VISALAANDHRA, VIJAYAWADA-4. Phone . 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

నంపుటి 14 సంచిక 61] విజయవాడ * 15-5-1964 శుక్రవారం [6 పేజీలు 7 న.పై.

దేశసమస్యల పరిష్కారానికి ప్రజాతంత్ర శక్తుల సమైక్య కృషి అత్యంతావశ్యకం

కమ్యూనిస్టుపార్టీ విధానాలకు వక్రభాష్యం చెప్పేవారి వాదనల్ని ఖండిస్తూ శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రసంగం

నూజీవీడు, మే 13

"ప్రస్తుతమున్న దేశసమస్యలపరిష్కారంకమ్యూనిస్టుపార్టీ ఒక్కదాని వల్లనే సాధ్యంకాదు. అందువల్లకాంగ్రెస్‌లోవలె-బయటవున్న కొంతమంది అభివృద్ధికాముకులను కూడ కార్యక్రమం ప్రాతిపదికపై కలుపుకొని రాగలిగినపుడే దేశసమస్యలు పరిష్కార మౌతాయి. వీనిని కాంగ్రెస్‌తో కలిసి పోవడంగా పొటిపార్టీవారు వింతవ్యాఖ్యానం చేస్తున్నారు. మరి కమ్యూనిస్టుపార్టీ ఎలాంటి కార్యక్రమం అమలు జరపాలో వారు వివరించడం లేదు" అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు నూజీవీడు బహిరంగ సభలో విమర్శించారు.

కృష్ణాజిల్లా, నూజీవీడు తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం నూజీవీడులో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గసభ్యులు శ్రీ వసుపులేటి వారాయణగారి అధ్యక్షతను మే 10 న జరిగింది.

1957, 1960సంవత్సరాల్లో జరిగినప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభల నిర్ణయాలను వాటిని అమలుపరచడంలో చైనా కమ్యూనిస్టు పార్టీకి, ఇతర ప్రపంచ పార్టీలకు వచ్చిన విభేదాలను ముఖ్యంగా యుద్ధమూ శాంతియుత సహజీవనం, విషయంలోను చైనా వారి ప్రమాద భరణులమగూర్చి తనభవ జాతీయ సమితి కార్యవర్గసమావేశంలో శ్రీ చండ్ర రాజేశ్వరరావు గారు వివరించారు. మన దేశంలో కమ్యూనిస్టు పార్టీని చీల్చుటకు చైనా వారిచ్చిన పిలుపు గురించి, భారత కమ్యూనిస్టుపార్టీలో 32 మంది జాతీయ సమితి సభ్యులు తీసుకున్న శిక్షణారాహిత్య చర్యలపై జాతీయ సమితి తీసుకున్న నిర్ణయాలు, రాష్ట్రంలో బోటి కమ్యూనిస్టు పార్టీని స్థాపిస్తూ శ్రీ సుందరయ్య, మరికొంతమంది కామ్రేడ్స్ చేసిన ప్రకటనలపై రాష్ట్రసమితి నిర్ణయాలను కూడా వివరించారు.

పార్టీలో ఐక్యతను కాపాడవలసిన ఆవశ్యకత, పార్టీరణ పార్టీసభ్యుల, సానుభూతిపరుల ప్రైవేటు కలదని విజ్ఞప్తిచేస్తూ, ఇందున పూనుకోవలసినదిగా వారిని కోరారు.

వ్యయం 8 వందలకోట్ల రూపాయలకు పెరుగుదల: ధరల పెరుగుదల: సామాన్య ప్రజలపై పన్నులు పెరుగుదల: పెట్టుబడిదార్ల దోపిడి పెరుగుదల: ఆయుధ సహాయం పేరుతో సామ్రాజ్యవాద వల్లు పెరుగుదల, యివన్నీ చేశానికి చైనా వల్ల వచ్చిన ప్రమాదాలే. ఇన్ని యిబ్బందులు దేశం ఎదుర్కొనగా శ్రీ సుందరయ్యగారు చైనా చేసింది తప్పేలే అని ఒక ప్రకటన చేయగానే సరిపోయిందా?

పెటారిటీపార్టీ, కాంగ్రెసు ప్రభుత్వమేసోషలిజం తెస్తుందని నమ్ముతున్నారని పోటీ పార్టీ నాయకులు అబద్ధాలు చెప్పుతున్నారు. కాని మాకు నెహ్రూ ప్రభుత్వం సోషలిజం తెస్తుందని నమ్మకముంచే మహా విజ్ఞాపన యాత్రలెందుకు; కార్మికవర్గ పోరాటాలెందుకు; రైతు సత్యాగ్రహాలెందుకు; సోవరిజంకొరకు జరిగే పోరాటంలో కాంగ్రెసులోని అభివృద్ధి కాముకులను కూడా కలుపుకు రావడం ద్వారా ఈ ప్రభుత్వంపై బలమైన పోరాటం జరపాలనే చైనావారినే, పోటీ పార్టీవారు కాంగ్రెస్‌లో కలిసిపోవడంగా చిత్రిస్తున్నారు. ప్రజలంతా ఒత్తిడి తీసుకువచ్చి పోటీపార్టీ వారు తమవర్యలను మార్చుకునేలా పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

తర్వాత శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు యిలా అన్నారు:

"ఈనాడు దేశంలో ప్రజల పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయి. ధరలు విపరీతంగా పెరుగుచున్నాయి. అదుపులో పెట్టుటకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవడం లేదు. అహార పదార్థాలు సరిపడినన్నితయారుచేసుకోలేని స్థితిలో వున్నాం.

ఇప్పుడు కాశ్మీర్ తగవు వచ్చింది. కాశ్మీర్ పాకిస్తాన్‌లో చేరాలని, అల్లర్లలో బయటవచ్చిన తర్వాత మరింత పెద్దయుద్ధాలోకి సాగుతుంది. నాగరాష్ట్రం భారతదేశం నుండి విడిపోవాలని పాకిస్తాన్ ఆయుధాలసహాయంతో అక్కడ పోరాటం సాగిస్తున్నారు. ప్రజల విసుగుదల నానాటి హెచ్చయింది. ఈ ప్రభుత్వం యీ సమస్యలు పరిష్కరించలేదని, ఈ సమస్యల పరిష్కారానికి అయూబ్‌ఖాన్ లాంటి నియంత పరిపాలనవస్తేకాని సాధ్యం కాదని కొంతమంది చదుపుకున్నవాళ్ళు కూడా మాట్లాడుతున్నారు. ఇది చాలా బీరపాటు అభిప్రాయం. భారతదేశ భవిష్యత్తును ఎవరో ఒక వ్యక్తివల్ల బాగుచేస్తారనుకోవడం పొరపాటు. భారతదేశ భవిష్యత్తు భారత ప్రజల చైతన్యమే.

(మిగతా 2 వ పేజీలో)

నాల్గు అరబ్ రాజ్యాధినేతలతో ప్రధాని కృశ్చేవ్ సంభాషణలు

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రలకు వ్యతిరేకంగా తగుచర్యల నిమిత్తం

అశ్వాన్, మే 13

అబ్జీనియా నాయకుడు హెచ్ బెల్లా, ఇరాక్ అధ్యక్షుడు ఆరెఫ్, యెమెన్ అధ్యక్షుడు సలాల్, ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ లతో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఇక్కడకు 500 మైళ్ళదూరంలో ఎర్రసముద్ర తీరాన ఉన్న రాన్‌బనాస్‌లో అతిముఖ్యమైన సంభాషణలు జరుపనున్నారు.

అశ్వాన్‌డామ్ ప్రథమదశ ప్రారంభోత్సవం 14 వ తేదీన జరిగిన తరువాత, వీరందరూ విమానంపై రాన్‌బనాస్ వెళతారు. వై మూడు రాజ్యాల అధినేతలు ఈ ప్రారంభోత్సవాల్లో పాల్గొనడానికి ఇక్కడకు వస్తున్నారు.

టోర్డాన్ నది మళ్ళింపు, ఏడెన్‌లో బ్రిటిష్ స్థానపరుల అరబ్ రాజ్యాల భద్రతకు ఇబ్బందులు తీసుకొని వస్తున్న ముప్పు మొదలైన సమస్యలను వీరు చర్చిస్తారు. ఈ ప్రాంతంలో సామ్రాజ్యవాదులు సాగించుతున్న కుట్రలను ఎదుర్కొనడానికి సోవియట్ నిర్దిష్ట సహాయాన్ని ఈ రాజ్యాలవారు కోరుతారని తెలుస్తూంది.

రెండవ బాదుంగ్ మహాసభగురించి, అందులో సోవియట్ ప్రాతినిధ్యంగురించికూడా ఈ వర్సంలో చగలదని భావించబడుతూంది.

ఈజిప్ట్ నాయకులతో చర్చలు సంతృప్తికరమని కృశ్చేవ్

అశ్వాన్, మే 13

ఐక్య అరబ్ రిపబ్లిక్ నాయకులతో తన సంభాషణలు సంతృప్తికరంగా ఉన్నాయని కృశ్చేవ్. నేడు అశ్వాన్ డామ్ నిర్మాణంలో పాల్గొంటున్న సోవియట్ సాంకేతిక నిబ్బందీ, వారి కుటుంబాలవారూ పాల్గొన్న సభలో ప్రసంగిస్తూ తెలిపారు. ఉభయులం ఒకరి పోకరం బాగా అర్థం చేసుకొన్నామన్నారు.

"సోవియట్, ఐక్యఅరబ్బు రిపబ్లిక్ సంబంధాలకు మంచి పునాదులున్నాయి. ఈ పునాదులను పరిరక్షించుకోవలసినదిగా, అశ్వాన్ డామ్ నిర్మాణంలో పాల్గొంటున్న మిమ్ములను కోరుతున్నాను"ని ఆయన అక్కడున్న సోవియట్ నివుణులను ఉద్దేశించి అన్నారు.

నేటి విశేషాలను ఆయన అక్కడివారికి తెలియజేశారు.

అనుకూల వాతావరణంవల్ల పండుపై నష్టంకలుగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకున్నాము కాబట్టి, సోవియట్‌లో ఈఏడాది పంట నిరుడుకన్నా బాగుంటుందని ఆయన తెలిపారు. సోవియట్‌లో అవసరాలకుపరిమితం ఎరువులు ఉత్పత్తి అయినప్పుడు "సోవియట్ ప్రజలుమంచే ఏమిటో మన శత్రువులుకూడా తెలియజేస్తారు" అని ఆయన అన్నారు.

చైనా పరిస్థితులను గురించి ప్రస్తావించి, "దేశంలోని సమస్యలను పరిష్కరించుకోలేక అక్కడి నాయకులు ప్రజలను తక్కువ తిని, తక్కువస్థాయి జీవనాన్ని పాగించమని అంటున్నారు. అలా చేస్తేనే మంచి విప్లవ రాజకీయపోరాటమూ లోపిస్తున్నారు. ఈ చైనా పద్ధతి జీవితాన్ని మనం కోరుకోవడంలేదు. అటువంటి పద్ధతిని ఉగ్రహించడంవల్లకాకపోవచ్చు, కాని దానివల్ల ఫలితాలు తక్కువ" అని కృశ్చేవ్ విమర్శించారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 14

నేడు విజయవాడలో గరిష్ట ఉష్ణోగ్రత 106 డిగ్రీలు ఉన్నది.

ధరల పెరుగుదలపై ముఖ్యమంత్రి ధోరణి

హైదరాబాద్, మే 13

అత్యవసర వస్తువుల ధరలలో ఎప్పటి కప్పుడు కానవస్తున్న పెరుగుదల నేటి ప్రధాన సమస్యయని, ఈ పెరుగుదలను నిరోధించడం కోసం ఏదో ఒకవిధానాన్ని రూపొందించడం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పత్రికల బారిలో ముచ్చటిస్తూ ఈ పెరుగుదలకు వివిధ ప్రదేశాలలో వివిధ కారణాలున్నా, తరచుగా ఈపెరుగుదల కృత్రిమంగా జరుగుచున్నదేనని చెప్పారు.

వివిధ రాష్ట్రాలుమధ్య చర్చలు జరిపి సమన్వితమైన, సముచితమైన ఆదరణ సాధ్యమైనవిధ వటకాన్ని ధరలపెరుగుదలను నిరోధించే నిమిత్తం రూపొందించుకోవలసి వున్నదని ఆయన అన్నారు. అటు ఉత్పత్తి దారుని కొంతవరకు లాభం కలిగిస్తూనే, వినియోగదారుపై అంచు దాటులో ఉండేలా సరసమైనధరలు నిర్ణయించ బడాలని ఒకా ఆసుస అన్నారు.

రాష్ట్రంలో ఏర్పాటు చేయబడ్డ పౌక ధరల కమిటీలు సంతృప్తికరంగా పనిచేస్తున్నాయని, 70 లక్షలమంది ప్రజలకు నిత్యావసర వస్తువులను సరస ధరలకు అందజేసే నిమిత్తం ఒక పథకం రూపొందించబడిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఏవైనా సహకార సంఘం విజయవంతంగా తన విధిని నిర్వహించాలంటే వట్టుదల, లక్ష్యశుద్ధి ప్రధానంగా అవసరమని, ఈ విషయంలో తన అనుభవం నిరాశాజనకంగానే ఉన్నదని ముఖ్యమంత్రి అంగీకరించాడు.

ధరల పెరుగుదల సమస్తపంతంగా అదుపులో పెట్టబడకపోయినట్లయితే రాష్ట్రంయొక్క ప్రణాళికా కార్యక్రమాలు అన్నిరకాల్లోనూ దెబ్బతింటాయని ఆయన చెప్పారు.

అవినీతి సమస్యను సంబంధించినంతవరకు ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద ఈ సమస్యకు అతీతంగా ఉన్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పుకొన్నారు.

కాశ్మీర్‌లో ఐ. రా. స పరిశీలకులు కార్యకలాపాలపై కేంద్రం అభ్యంతరం

న్యూఢిల్లీ, మే 14

కాశ్మీర్‌లో ఐ. రా. స. పర్యవేక్షకుల కార్యకలాపాల గురించి, ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకే తరహకు ఫిర్యాదు యేదీ అందలేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న పత్రికల వారితో చెప్పారు.

అయితే కాశ్మీర్‌లో ఐ. రా. స. పరిశీలకుల విధులు పరిమితమేనని, అందుకు నియమింపబడిన యితర వ్యవహారాల్లో తలదూర్చరాదని ఆయన అన్నారు.

వారి కొన్ని రాజకీయ కార్యకలాపాలను గురించి భారత ప్రభుత్వం ప్రధాన పర్యవేక్షణాధికారికి గతంలో వారా తెలియ జేసినట్లు ఆయన చెప్పారు.

అందుపై ఆయన తగు విధంగా తనవారిని హెచ్చరించడం జరిగిందని ఆయన చెప్పారు.

చైనాకు కెనడా గోధుమలు

అట్టావా, మే 13

చైనాకు కెనడా 4 కోట్ల 20 లక్షల బుషెల్స్ గోధుమను సప్లయి చేస్తుందనీ, ఈ విషయమై ప్రభుత్వాల మధ్య ఒడంబడిక కుదిరిందనీ, కెనడా వాణిజ్యమంత్రి సైకేల్ షార్ప్ కామన్స్ సభలో సోమవారం నాడు చెప్పారు.

భోపాల్ భారీవిద్యుత్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు కరువు భత్యం పెంపు: మేనేజిమెంటుతో ఒప్పందం కుదిరిన ఫలితంగా

భోపాల్, మే 14

ఇక్కడున్న భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెంపు కరువుభత్యాన్ని చెల్లించుతారు.

మేనేజిమెంటుకూ, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘానికి మధ్య కుదిరిన ఒడంబడిక ఫలితంగా కరువుభత్యం పెంచినారు.

కరువుభత్యంలో ఈ పెంచింపు ఈ ఏడాది ఫిబ్రవరి నుండే వర్తింపజేయడానికి మేనేజిమెంటు అంగీకరించింది.

నెలపు అయిదువందల రూపాయల వరకూ జీతాలున్న వారందరికీ ఈ కరువుభత్యం వర్తించుతుంది.

ఈ ఒడంబడిక ఫలితంగా ఇంతకు ముందున్న కరువుభత్యం మూడున్నర రూపాయల నుండి 20 రూపాయలవరకూ పెరిగే అవకాశం ఏర్పరిచింది.

మధ్య ప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల చట్టం నిబంధనల క్రింద ఈ ఒడంబడిక కుదిరింది.

నెలకు అరువందల రూపాయిలవరకు జీతమున్నవారికి కరువుభత్యం పెంచే విషయం త్వరలోనే నిర్ణయిస్తారు.

సూడాన్ పర్యటనకు అయూబ్ ఆమోదం

కరాచీ, మే 13

సూడాన్‌లో పర్యటించవలసిందిగా కోరుతూ ఆ దేశ అధ్యక్షుడు పంపిన ఆహ్వానాన్ని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అంగీకరించారు.

ప్రస్తుతంసూడాన్ అధ్యక్షుడు అబాజ్ పాకిస్తాన్‌లో పర్యటిస్తున్నారు.

నేటి ఉదయం అయూబ్‌ఖాన్‌తో సంభాషణ జరిపిన సందర్భంలో అబూద్ ఈఆహ్వానాన్ని అందచేసినట్లు తెలుస్తున్నది.

ఈ సంభాషణలలో అబూద్‌కు సహాయంగా ఆయనవెంట నల్గురు మంత్రులు, కరాచీలోని సూడాన్ రాయబారికూడా వున్నారు.

అయూబ్‌ఖాన్‌కు సహాయంగా ఆయన ప్రధాన కార్యదర్శి, విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి, రక్షణ కార్యదర్శి, సూడాన్‌లోని పాకిస్తాన్ రాయబారి వున్నారు.

ముఖ్యమయిన అంతర్జాతీయ సమస్యల గురించీ, ఉభయులకు ఆసక్తికరమైన విషయాలను గురించి చర్చలు జరిగాయి.

(శ్రీ) వి. వి. జి. రాజుకు ఇప్పుటికీ స్పృహ లేదు'

రాజా పరిస్థితిపై కేంద్రమంత్రి డాక్టర్ సుశీలనయ్యర్ ప్రకటన

చండీఘర్, మే 14

కాదు ప్రమాదానికి గురైన ఆంధ్ర విద్యామంత్రి శ్రీ వి. వి. జి. రాజుకు ఈ నాటికీ కూడా స్పృహరాలేదు.

మే 11 వ తేదీ సోమవారం రాత్రి తలకు బలమైన గాయాలు తగిలినప్పటి నుండీ ఇప్పటి వరకూ ఆయనకు ఇక్కడిలో ఉన్నారు.

ఢిల్లీనుండి నేడిక్కడికి వచ్చిన కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలనయ్యర్ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ రినెర్చి ఇన్‌స్టిట్యూట్‌లోని వై ద్యనిపుణులతో సమావేశమై శ్రీ రాజు పరిస్థితి గురించి చర్చించారు.

ఆ తరువాత ఆమె వత్రికా విలేకరులతో మాట్లాడుతూ యిలా చెప్పారు:

"శ్రీ రాజును అత్యంత శ్రద్ధతో డాక్టర్లు చూస్తున్నారు. ఆయన సాధారణ పరిస్థితి మెరుగైనేవుంది. ఆయన ప్రమాదం నుండి బయట పడ్డారని డాక్టర్లమైన మేము యింకా చెప్పగల స్థితిలో లేము."

శ్రీ రాజు పరిస్థితిని గురించి చర్చించడానికని నేడు జరిగిన వైద్య నిపుణుల సమావేశానికి డాక్టర్ సుశీలనయ్యర్‌తో పాటు, ఢిల్లీ నుండి వచ్చిన న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ఎల దేవ్ సింగ్, పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ సెనర్చి సంస్థ డైరక్టర్ డాక్టర్ తులసీదాస్, హెల్త్‌సర్వీసెస్ డైరక్టరు కర్నల్ డి. ఛాతియా, సర్జరీ డైరక్టర్ డాక్టర్ సంతోష్ సింగ్, వైద్యశాఖా డైరక్టర్ డాక్టర్ పి. యన్. చుట్టున్ని, మెడికల్ సూపరింటెండెంట్ లెఫ్టినెంట్ జనరల్ ఛాతియార్లు పాల్గొన్నారు.

శ్రీమతి పి. వి. జి. రాజు కోర్కె మేరకు ఆమె రించి సలహాలను యివ్వడానికి ఇంకా కొంత మంది డాక్టర్లు ఇక్కడికి రాబోతున్నారని డాక్టర్ సుశీలనయ్యర్ పత్రికలవారికి తెలిపారు.

తొలి వార్తలు

శ్రీ రాజును నంగర్‌హెనర్ ఆసుపత్రినుండి అంబులెన్సు వాన్‌లో ఈవేళ ఉదయం ఇక్కడికి తీసుకొనివచ్చి, పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో జేర్చారు.

నంగర్‌నుండి ఆయనతోపాటు ఇద్దరు వైద్యనిపుణులు వచ్చారు.

శ్రీ రాజుతోపాటు గాయపడిన వుండాయి విద్యాశాఖాధికారి శ్రీ టి. ఆర్. శర్మ మరొక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు ఇప్పుడిక ప్రమాదం తప్పిపోయిందనీ డాక్టర్లు ప్రకటించారు.

శ్రీయుతు పి. వి. జి. రాజు నేడు ఢిల్లీనుండి ఒక ప్రత్యేక విమానంలో యిక్కడికి వచ్చారు.

శ్రీ రాజు చికిత్సపొందుతున్న వైద్య సంస్థ సర్జరీ డిపార్టుమెంటు వైద్యులు పత్రికలవారితో మాట్లాడుతూ, "శ్రీ రాజు పరిస్థితి మొత్తంమీద మెరుగైనట్లు కనపడుతున్నది" అని అన్నారు.

నాడి, రక్తపోటు తృప్తికరంగానే వున్నట్లుగా ఆసుపత్రిలో విచారించగా తెలిసింది.

పండాయి గవర్నరు శ్రీ హనీక్ మహమ్మద్ ఇబ్రహీమ్ స్వయంగా ఆసుపత్రికి వచ్చి శ్రీ రాజు ఆరోగ్యపరిస్థితిని తెలుసుకొని వెళ్ళారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ ఫీమ్ సేన్ సవారీ, ఆయన సతీ, పండాయి ఆర్థిక మంత్రి డాక్టర్ గోపీచంద్ భార్గవా గార్లు కూడా వచ్చి శ్రీ రాజును చూసి వెళ్ళారు.

కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ శ్రీ రాజును చూడటానికి రేపు ఇక్కడికి వస్తున్నారు.

శ్రీ రాజు సతీ రేపే బగలంతా తన భర్త మంచం వద్దనే వున్నారు.

విశాఖనుండి డాక్టరు

ఆంధ్ర ప్రభుత్వం ఆదేశానుసారం న్యూరో సైనిరియాలజిస్టు డాక్టర్ బి. దయానంద్ శ్రీ పి.వి.జి. రాజువద్ద వుండేందుకు నేడు వండీఘర్‌కు బయలుదేరి వెళ్లారు.

క్యూబాతో బ్రెజిల్ తెగతెంపులు

రియోడిజనిరో, మే 13

క్యూబాతో తమ దౌత్య సంబంధాలను తెంచుకున్నామని బ్రెజిల్ ప్రభుత్వం నేడిక్కడ అధికార ప్రకటన చేసింది.

బ్రెజిల్‌లో గౌలార్ట్ నాయకత్వం కింద ఉన్న అభివృద్ధికాముక ప్రభుత్వాన్ని సైనికాధికారులు తిరుగుబాటు చేసి ఇటీవల కూలదోసిన విషయం పాఠకులకు తెలిసినదే. తిరుగుబాటు అనంతరం అమెరికా అనుకూల ప్రభుత్వం ఏర్పడింది.

లావోస్‌లో మితవాద తటస్థ పక్ష సేనల విలీనీకరణ

వియంతియాన్, మే 13

లావోస్‌లో మితవాద, తటస్థ పక్ష సేనల విలీనీకరణ జరిగిందని రక్షణ మంత్రిత్వశాఖ వారు ప్రకటించారు. ఈ రెండు పక్షాల విలీనీకరణ ఇటీవల జరిగిన విషయమూ, రెండు పక్షాల సేనలూ కలిసి తనచేతికింద ఉంటాయని ప్రధాని సౌవన్నఫామా ప్రకటించినవిషయమూ పాఠకులకు తెలిసినదే. ఈరెండుపక్షాల ఏకీకృత కోప్రాపిక్ అభేదా సహా పదకొండు మంది సభ్యులుగల సైనికాధికారవర్గం అధికారంకింద ఉంటుందని కూడా ఈ ప్రకటన తెలిపింది.



విశాలాంధ్ర

ధరల పెరుగుదల

ధరల్ని అదుపులో పెట్టడానికి ప్రభుత్వము, ప్రజలూ చెరుసగం పాలు కావలసివున్నదని పెహ్రూ సెలవిచ్చారు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి.

ఇవే, అందుకవసరమైన చర్యలు తీసుకునే విషయంలో మాత్రం చురుకు-కదుపు లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు వూర్లుకొన్నారు.

ధరల పెరుగుదల నిరోధించడానికి ప్రభుత్వమే ఆహార ధాన్యాల బోరు వ్యాపారం చేబట్టడం అత్యావశ్యకమని దేశం ఆందోళన చెస్తోంది. ఇంకా ప్రభుత్వముండు కిష్టపడకుండా మిల్లర్లకు, బోరు వ్యాపారస్థులకు లొంగు దాటు చూపుతోంది.

ఈ లోపాలన్నిటినీ తక్షణం సరిదిద్దవలసిందే, ధరల పెరుగుదలకు ప్రధానికారం బలిఅయ్యే ప్రమాదం వీర్పడవచ్చు.

అంచేత ముఖ్యమంత్రి గాని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాని ధరలనివిషయంలో వేదాంతంచెబుతూ ఆపసందడుండకూడదు. పోకను పొంద కుండానూ ఉండే పథకాలలో కాలం వెళ్ళబుచ్చితే ప్రమోజనం శూన్యం.

ముఖ్యమంత్రి చెప్పినట్లు ఉత్పత్తి దారుడు మంచి ధర గిట్టుబాటై, వినిమయదారుకు కూడా న్యాయం జరగాలంటే, ఆహారధాన్యాల బోరు వ్యాపారాన్ని ప్రభుత్వం వెంటనే చేబట్టడం ఉత్తమ మయిన మార్గం. నిన్నగాక మొన్నకాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నియమించిన ఉపసంఘం కూడా ఈ సూచనే చేసింది.

దీనితోపాటు చొకధాన్యం డిపోలు ఎక్కువగా ఏర్పాటు చేయాలి. కనీసం ప్రతి అయిదుపందల కుటుంబాలకూ ఒక డిపోచొప్పునపెట్టి, పుష్కలంగా సరుకు లభ్యమయ్యేలా చూస్తేనే ప్రజలకైనా వెసులుబాటు కలుగుతుంది.

అలాగే హోటళ్ళకు, రెస్టారెంట్లకు ఆహార ధాన్యాలు అవసరమైనంతగా సప్లయిచేసి, భోజనానికి, తినుబండారాలకూ రేట్లు తగ్గింప చేయాలి.

పారిశ్రామికకార్మికులకూ, ఉద్యోగులకూ ధరల ఆలవెన్సు పెంచాలి. దానిని జీవనవ్యయ సూచికతో జత పర్చాలి. ఆ సూచికలను కూడా సముచితంగా సంస్కరించాలి.

కడుపు మాసాల్లో ప్రతిచోటా ప్రభుత్వ సాయ కార్మికులకు ఉపాధి సదుపాయాలూ, పరపతి సౌకర్యాలూ కలిగించాలి.

ధరల్ని అదుపులో పెట్టడానికి, ధరల పెరుగుదల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజల్ని ఆదుకోడానికి ప్రభుత్వం చేయవలసిన కనీసకర్తవ్యాలివి. వీటిని అమలు పర్చకుండా ఎన్నిమాటలు చెప్పినా వట్టి బూటకాలపుతాయేగాని, ఆపత్కాలంలో ప్రజల్ని ఆదుకోపడం మాత్రం జరగదు.

ప్రాథమిక విద్యలో గుణాత్మక అభివృద్ధి ఆవశ్యకత

నిర్బంధ ప్రాథమిక విద్యపై జరుగుతున్న గోష్ఠిలో శ్రీమతి రామచంద్రన్ ప్రసంగం

పూరి, మే 13

దేశంలో ప్రాథమిక విద్యావిధానంలో గుణాత్మకమైన అభివృద్ధిని సాధించవలసిన ఆవశ్యకతను గురించి కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీమతి సౌందరం రామచంద్రన్ నేడిక్కడ వాక్రువ్రువ్రువ

హెచ్చు కరువుభత్యం కొరకు ఆర్. టి. సి.తో యూనియన్ చర్చలు

మే 16, 17 తేదీలలో తమ నిర్ణయాన్ని తెలుపగలమని యూనియన్‌కు వర్తమానం

హైదరాబాద్, మే 13

ఆర్. టి. సి. పనివారికి కరువుభత్యం హెచ్చించడంపై ఈ నెల 16, 17 తేదీలలో తమ నిర్ణయాలను తెలియజేయగలమని ఆర్. టి. సి. బోర్డువారు ఎంప్లాయీస్ యూనియన్‌కు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితులలో నెలకు రు. 15 ల కనీస కరువుభత్యం యివ్వాలని యూనియన్ ప్రతినిధులు బోర్డువారికి నొక్కి వక్కాణించారు.

మే 11 న ఉదయం 10 గంటలకు పి. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ చీఫ్ సైన్ ప్రెసిడెంటు శ్రీ పి. యస్. అబ్రహాం నాయకత్వాన ప్రతినిధివర్గం కార్పొరేషన్‌బోర్డు ఉప సంఘంతో కరువు భత్యం పెంపుదల సమస్యపై చర్చలు సాగించింది. నెలకు 15/-డు కనీస కరువు భత్యం తక్షణం యివ్వవలసిన ఆవశ్యకతను జీవన ప్రమాణ సూచికతో కరువు భత్యాన్ని తోడింపవలసిన అవసరాన్ని యూనియన్ ప్రతినిధులు నొక్కి చెప్పినారు. చాలకాలంగా ఆహార వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన విషయంగూడా బోర్డు దృష్టికి తెచ్చినారు.

అన్ని విషయాలు వరిగణన లోనికి తీసుకొని, 16, 17 తేదీలలోగా కార్పొరేషన్‌వారు తమ మావనంను యూనియన్‌కు తెలియచేయ గలరని, తర్వాత రెండు మూడు రోజుల్లో తిరిగి యూనియన్‌తో సంప్రతింపులు కొన సాగించ గలరని తెలియ చేశారు.

మధ్యాహ్నం 2 గంటలకు యూనియన్ చీఫ్ సైన్ ప్రెసిడెంటు శ్రీ పి. యస్. అబ్రహాంగారి అధ్యక్షతన యూనియన్ కేంద్ర కమిటీ సమావేశం యూనియన్ కార్యాలయంలో జరిగింది. బోర్డు సభ్యులతో, కరువు భత్యం కోర్కెపై జరిగిన చర్చలుగురించి ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యల్. అంజయ్యగారు వివరించాడు. మూడు వారాలలోపుగా బోర్డు అభిప్రాయం తెలిపిన తర్వాత, మరల కేంద్రకమిటి చర్చించాలని సూచించారు. కార్పొరేషన్ వారు ఇంతవరకు పరిష్కారం చేయకుండా వుంచిన ప్రధాన కోర్కెల విషయములో జరుగుతున్న జాప్యానికి ఆందోళన వ్యక్తంచేస్తూ, ఒక వారం రోజుల లోగా అన్ని కోర్కెలమీద కార్పొరేషన్ తన తుది నిర్ణయాన్ని యూనియన్‌కు తెలియచేయాలని కార్పొరేషన్‌ను కోరుతూ తీర్మానించారు.

కరువుభత్యం, మిగతా కోర్కెల విషయాలు చర్చించి తుది నిర్ణయం చేయటానికిగాను, యీ నెల ఆఖరు వారంలో యూనియన్ జనరల్ కౌన్సిల్ సమావేశం జరపాలని కూడ తీర్మానించారు.

పరిశ్రమల్లోని క్రమశిక్షణ నియమావళిని దిక్కరించి, యూనియన్‌తో చేసుకొన్న ఒడంబడికకు భిన్నంగా కరువు భత్యం సమస్యపై గుర్తింపులేని పోటీ యూనియన్ (జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) వారితో కార్పొరేషన్ వారు సంప్రతింపులుచేయటంపట్ల విరసనను తెలియ చేస్తూ యిట్టి క్రమవిరుద్ధ వైఖరిని విజనవంతంగా కార్పొరేషన్‌ను కోరుతూ తీర్మానించారు.

వ్యాయమైన కనీస హక్కుల సాధనకు ఆర్. టి. సి. పనివారు అందరు సమైక్యంగా వుండి, వాటి సాధనకు యూనియన్ యిచ్చే కార్యక్రమాన్ని అమలు జరుపుటకు సిద్ధంగా వుండాలని విజ్ఞప్తి చేశారు.

పేరొక తీర్మానంలో, యిటీవల కాలంలో కార్పొరేషన్ అధికారులు కార్మికులపై అయిన దాడికి, కానిదానికి చాల తీవ్రమైన శిక్షా చర్యలు తీసుకోవటం, చీకాకు కల్గించే దోరణిని ప్రదర్శించటంలో, రవాణా సర్వీసులో అధికారులు కార్మికుల మధ్యపుండవలసిన సామరస్యోరణి పూర్తిగా విస్మరించబడుచున్నదని కార్మికులలో తీవ్ర అసంతృప్తి పెరుగుచున్నదని అందుచేత వాతిర్యత తగ్గించుకొని కార్మికుల సహకారం పొందుటకు కార్పొరేషన్ అధికారులు ప్రయత్నించాలని తీర్మానించారు.

వచ్చిన గోదావరి డివిజన్‌లోని రోడ్డు రవాణా కార్మికులలో అత్యధిక సంఖ్యాకులు ఐ. యన్. టి. యు. సి. కి అనుబంధంగా వున్న ఆంధ్ర ఆర్.టి.సి. నేషనల్ వర్కర్సు యూనియన్‌కు బలపరుస్తున్నారు. గనుక, తమ యూనియన్‌ను గుర్తించవలసిందిగా కార్పొరేషన్‌ను ప్రభుత్వ కార్మికశాఖను కోరినాయి.

అయితే, సభ్యత్వం పరిశీలనకుగాను ఎంప్లాయీస్ యూనియన్‌కు, జాతీయ వర్కర్సు యూనియన్ తమ సభ్యత్వం 1,07,6 మాత్రం అని లిస్టులను దాఖలు చేసింది. అయితే తమడేమొరిటీ అని నవాలు చేసిన జాతీయ వర్కర్సుయూనియన్, సూపరు వైజరుఅపాయింటుమెంట్ రెండుసార్లు గడువులు ఇచ్చినా, సభ్యత్వ లిస్టులు దాఖలు చేయలేక పోయినాయి. ఫలితంగా వర్కిషాగో దావరి డివిజన్‌లో ఎంప్లాయీస్‌యూనియన్ కార్మికుల ప్రాతినిధ్య సంఘంగా గుర్తించాలని ప్రభుత్వ కార్మిక శాఖవారు కార్పొరేషన్‌కు తెలియ చెప్పినారు.

ఇప్పటిలో ప్రయాణం చేయువారు ప్రయాణ సందర్భంగా టిక్కెట్లుకొన సందున కండక్టర్లపై శిక్షణ చర్యలు తీసుకోవటం తప్పనిసరి టిక్కెట్లు కొనవలసిన బాధ్యత ప్రయాణికులకు పుందాలని ఆ బాధ్యత విస్మరించి టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయువారిపై తగు చర్యలు తీసుకోవాలని, అందు కనుగుణంగా మోటారు వెహికల్సు రూల్సులో తగు సవరణలు చేయాలని ఎంప్లాయీస్ యూనియన్ చాలా కాలంగా ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చింది.

పై సూచనను ఆమోదించి, చట్టాలు లేక రూల్సు మార్చవచ్చని తెలియచేస్తూ, టిక్కెట్లు లేక రూల్సు

మృత్యుంజయనగర్ ఇళ్ళ కమిటీ ఏర్పాటు

నర్సాపురం, మే 8

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం పట్టణంలో 1952 లో ఆస్పటి జిల్లాకోర్టువారి స్థలంలో సుమారు 40 బడుగువాండ్లు ఇళ్ళు వేసుకొన్నారు. హరిజనులు, మేదరవారు, చేతవృత్తులవారు, మొదలగువీరంతా మొలోతు నీరు నించే పల్లపు ప్రాంతం అయిన ఈ స్థలంలో మెరకచేసుకొని అనేక వ్యయప్రయాసలుపడి ఇళ్లు వేసుకొన్నారు.

ఈ స్థలం ఇటీవల వర్షాలకుండి నర్సాపురం టౌన్ వారికి దక్కడం వడింది. చాలా వ్యయ ప్రయాసపడి ఇళ్ళు వేసుకొన్న వేద వారము కొబట్టి వర్షాలు ఆపటికి మరు ఇప్పించ వలెనని టౌన్‌కి ప్రతిపాదించు వారు కోరారు.

ఈ విషయమై ప్రభుత్వంలోను జిల్లా పరిషత్తులోను ఇటీవల టౌన్ ఆఫీసులోను ఉత్తరములు ఉపన్యాసములు 1952 నుండి ఇళ్ళ కమిటీని ఏర్పాటుచేసుకొని పనిచేస్తున్నాడు.

నిన్న జనరల్ బాడీ జరిసి అందులో ఇంత వరకు జరిగిన పనిపద్ధతులపై సమీక్షచేసుకొని 11 మందితో నూతన కమిటీని ఎన్నుకొన్నారు శ్రీ ఆరేటి నర్సయ్య ప్రసిడెంటుగాను, మల్లాది సత్తిరాజు కార్యదర్శిగాను మరి 9 మంది కమిటీ సభ్యులుగాను ఒక కమిటీని ఏర్పరచుకొన్నారు.

ఇప్పటికి 12 సం॥నుండి అనేక వ్యయ ప్రయాసలువడి ఎత్తువల్లములు సరిచేసి ఇళ్ళు వేసుకొనివున్న నివుపేదలకు, స్వల్ప జరీదుకి సరయి స్థలము ఇప్పించవలెనని పైకమిటీ అధికార్లను కోరుతూ ఒక ప్రకటన చేసింది.

జాతీయ సమితి నిర్ణయాలకు పెద్దు ప్రాంతాల్లో కమ్యూనిస్టు కమిటీల ఆమోదం

బొదలి, మే 13

జాతీయసమితి నిర్ణయాలను ఆచెంచిస్తూ బొదిలి. దేవరకొండ. కోవూరు తాలూకా కమ్యూనిస్టు సమావేశాలలో తీర్మానించారు.

నెల్లూరు జిల్లా బొదిలి తాలూకా కమ్యూనిస్టు పార్టీ నభ్యుల, సానుభూతి పరుల సమావేశం బొదిలి పట్టణంలో కార్యదర్శి శ్రీపైగడ్డి దానాయిమాం అధ్యక్షతన ఈ నెల 3 వ తేదీన బొదిలిలో జరిగింది. వివిధ గ్రామాల నుండి 115 మంది ఈసమావేశానికి హాజరయ్యారు. జాతీయ సమితి, రాష్ట్రసమితి తీర్మానాలను శ్రీ యుతులు తె. గుమస్తామిరెడ్డి, యస్. కాశిరెడ్డి గార్లు వివరించారు.

జాతీయ సమితి సమావేశం నుండి వాకౌట్ చేసిన 32 మంది చర్యను ఖండించి, వారిని సస్పెండ్ చేసిన జాతీయ సమితి తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

రాష్ట్రంలో పోటీ పార్టీ కమిటీని ఏర్పాటు చేసిన వారిపై రాష్ట్ర సమితి తీసుకున్న చర్యలను ఆమోదించారు.

శ్రీ సుందరయ్యగారు ఏర్పాటుచేసే పార్టీ సమావేశానికి పార్టీ సభ్యులూ సానుభూతిపరులు ఎవరూ హాజరుగారాదని సమావేశం తీర్మానించింది.

ఈ తీర్మానాన్ని నలుగురు మాత్రమే వ్యతిరేకించారు.

కొనకనమిట్ల పార్టీశాఖ ఆమోదం

పొదిలితాలూకా కొనకనమిట్ల పార్టీసభ్యుల విస్తృత సమావేశం శ నెల 1 వ తేదీన శ్రీ కె. రామయ్యగారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి శ్రీయుతులు పానికొమ్ము కాశిరెడ్డి. పి. బజన్‌గుప్త హాజరై జాతీయ సమితి రాష్ట్రసమితి తీర్మానాలను వివరించారు. చర్చల అనంతరం జాతీయసమితి, రాష్ట్ర సమితిచేసిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తూ సమావేశం తీర్మానించింది.

దేవరకొండ తాలూకా పార్టీ ఆమోదం

దేవరకొండ, మే 12

పోటీ పార్టీ నిర్మాణానికి పిలుపిచ్చిన 32 మందిపైన, ఆంధ్రలో పోటీ పార్టీని నిర్మించిన వారిపైన జాతీయసమితి, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితులు తీసుకొన్న శిక్షణ చర్యలను నల్లగొండజిల్లా దేవరకొండతాలూకా కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీలో ఆమోదిస్తూ తీర్మానించారు.

దేవరకొండ తాలూకా గోనబోయినవల్లి గ్రామం వ్రతాపనగర్‌లో తాలూకా కమ్యూనిస్టు పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. 30 గ్రామాలనుండి 80 మంది ప్రతినిధులు వచ్చారు. అధ్యక్షవర్గంగా శ్రీయుతులు ఎల్మి నేటి పెద్దయ్య, జి. రామకృష్ణారెడ్డి, తుమ్మసాని వేణుగోపాలరావుగారలు ఎన్నుకోబడినారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వల్లా వర్ధనరెడ్డిగారు జాతీయసమితి, రాష్ట్రసమితి తీర్మానాలను వివరించారు. సంవత్సరం పైగా శ్రీయుతులు జనవపున్నయ్య, సుందరయ్య గార్లు పార్టీలో చీలికకుగాను చేసిన ప్రయత్నాలను ఆయన విశదం చేశారు.

పంచాయతీ ఎన్నికలు గురించి శ్రీ బి. రామకర్మగారు తీర్మానము ప్రవేశపెట్టగా, దేవరకొండ సమితి ప్రాంతములో 46 పంచాయతీలకు ఎన్నికలు జరుపబడుచున్నవనీ, ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో వున్న కూప్యాములు, పెత్తందార్లు పంచాయతీల్లో అధికారాన్ని ఎలాగైనా స్వాధీనపర్చుకోవాలనే ఉద్దేశ్యంతో ముందుకువస్తున్నారన్నారు. కాబట్టి గ్రామాభ్యుదయం కోరే సభ్యతరగతి చేవ్రేతరగతి, రైతు, వ్యవసాయ కార్మికులు ఏకమై వ్రతిపాదికపై ఎన్నికల్లో ఓడించాలని తెలిపారు. సత్యాగ్రహంపల్ల ప్రభుత్వం లవలం దించిన మొండి వైఖరికి జవాబుగా కాంగ్రెసు గుత్తాధికారాన్ని దెబ్బ తియ్యడం, ద్వారా ప్రభుత్వానికి జవాబు చెప్పాలన్న ఆవసర తీర్మానాన్ని ప్రతినిధులు చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు.

సత్యాగ్రహ ఉద్యమానికి కోర్చుడిన మిత్రులకు, సత్యాగ్రహులకు ధన్యవాదాలు తెల్పుతూ మరొక తీర్మానం చేశారు.

కోవూరు తాలూకా కమిటీకి నూతన కార్యదర్శి ఎన్నిక

కోవూరు, మే 12

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఉప్పలపాడు గ్రామంలో శ్రీమత్యాల చెంచయ్యగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. శంకరయ్య, సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ బి. శంకరయ్యగారు సమావేశానికి హాజరైనారు.

తాలూకా సమితి కార్యదర్శి శ్రీ జక్కా వెంకయ్యగారు బోటీపార్టీ నిర్మాణానికి కృషి చేస్తున్నాడనే కారణంగా రాష్ట్ర సమితి వారి సభ్యత్వాన్ని పస్పెండు చేసింది. అందువలన జూన్‌లో జరుగబోవు తాలూకా మహాసభలోపున తాత్కాలిక కార్యదర్శిగా శ్రీ గునుపాటి రామపంద్రయ్యగారిని ఎన్నుకొన్నారు. శ్రీ ముర్యాల చిదంబరంగారిని తాలూకా కమిటీకి నికి కోఆప్ట చేసుకున్నారు. జూన్‌లో తాలూకా సభను చేగుంటపాడులో జపన నిర్ణయించాడు. పంచాయతీ యెన్నికల విషయం చర్చించి తగు నిర్ణయాలు తీసుకున్నారు.

విజయవాడ 23 వ వార్డు పార్టీశాఖ ఆమోదం

విజయవాడ, మే 13

విజయవాడ 23 వ వార్డు కమ్యూనిస్టుశాఖ సమావేశం మే 10 న ఉదయం శ్రీ పాపేల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగింది. శాఖ సభ్యులు 12 మందికోగూ ఎనమండుగురు హాజరయ్యారు.

పోటీ పార్టీవారిపై జాతీయసమితి చేసిన తీర్మానాన్ని ఖరపడుతూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు.

వార్డుశాఖ కార్యదర్శి శ్రీ మదర్భవరావు ఇచ్చిన రాజీనామాను ఆమోదించి శ్రీ గాదేవల్లి సింహాచలాన్ని శాఖ కార్యదర్శిగాను, శ్రీ పాదేల్లి నరసింహారావును సహాయ కార్యదర్శిగాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సమావేశానికి పట్టణ సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వెల్లంకి సుబ్బారావుగారు, సమితి సభ్యులు శ్రీ బిగ్ తావు మాకయ్యగార్లు హాజరయ్యారు.

పాలకొల్లులో ఇండ్ల పన్నుల హెచ్చింపు యత్నం

ఆందోళన తెలుపుతూ ముఖ్యమంత్రికిమెమోరాండం

పాలకొల్లు, మే 12

పన్నుల గోదావరిజిల్లా పాలకొల్లుకు ఈ నెల 7 వ తేదీన విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికి పాలకొల్లు పంచాయతీ కోర్టు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ అడపాల సత్యనారాయణగారు మెమోరాండం అందజేశారు. ఇండ్ల పన్నులపై పన్ను చెల్లింపు దారుల సంఘం ఏర్పడుకొన్న మెమోరాండం యింకా చెందింగలో పుండగానే రివిజన్ ఆఫీసర్ తన కార్యక్రమాన్ని ప్రారంభించడం వల్ల ఈ మెమోరాండంలో ఆందోళన వెలిబుచ్చడింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగార్లు యీ నెల 7 వ తేదీన పాలకొల్లు విచ్చేశారు.

మెమోరాండంలో దిగువ విషయాలున్నవి: "మా పట్టణమునకు యీయుధ్య రివిజను ఆఫీసరు వచ్చి మరల యిండ్ల పన్నులను పరిశీలించుచున్నాడు. ఇదివరకు అధికంగావేసిన పన్నులలో పతమత మౌతూ, మున్సిపాలిటీకి అప్పీలు చేసుకోగా, కొన్ని విదారణ అయి నవి, ఇంకా విచారణ కావలసినవి పూడా వున్నవి. అధీగక యీ పన్నుల వసూలు ఆపుచేయమని – పన్నులు మరీ ఎక్కువ కాగలవనే భీతి ప్రజలలో వ్యాపించింది. ఆయగబోయేదిపూడా అంతేనని మా నమ్మకం. కనుక ప్రస్తుతం ఆరివిజన్ ఆపుజేసి, మాకు కలిగిన యీ ఆందోళన తగ్గించవలసిందిగా కోరుతున్నాము.

పన్నాపురం కొల్వాపై పాలకొల్లులో వున్న పీ.డబ్ల్యూ.డీ పంతెనలు ఎప్పుడో కట్టినవి. అవి బాలా యిరుకుగానూ, ఇబ్బందిగానూ వున్నవి. తరుచు ప్రమాదాలు జరుగుచున్నది. అన్ని ప్రాంతాలలోనూ పూదగానే రివిజన్ ఆఫీసర్ తన కార్యక్రమాన్ని విర్మించ జరుగున్నది. వీటిని కూడా ఆదే మాదిరిగా పునర్నిర్మాణం చేయాలి. పాలకొల్లు మున్సిపాలిటి వారు కూడా యీ విషయమై అధికారులు కూడా తెలియ చేసికొన్నప్పటికీ ఇంతవరకూ ఏమీ చర్య తీసుకోలేదు. ఇది దొడ్డిదార్లు పాపుర్లోడ్డు ఇదు ముఖ్యమైన అత్యవసరమైన వంతెన. వీలవరం, గుడివాడ మొదలగు పట్టణాలకు పాలకొల్లు సహకార పంచదార ఫ్యాక్టరీకి, రైల్వేస్టేషనుకు పోవటానికికూడా యిది ఒక్కటే మార్గం. ఈ వంతెనమీదుగానే యీ రాస్తా అంతా వరువవలసి వుంది. కాదు మార్గము లేదు. అతిముఖ్యమైన యీ వంతెన విషయంకూడా తనరు పరిశీలించవలసినదిగా కోరుతున్నాము.

పట్టణ పారిశుద్ధ్యం విషయంలో మా. మంచినీటి పరపరాను ముదుగుపీరు పాయదలకు దోమల బాధ నివారణకు పాలకొల్లు మునిసిపాలిటీ యింకా ఎక్కువ శ్రద్ధ వహించి పని చేయుటకు తగిన ఆర్థిక సహాయం మున్సిపాల్టీ కోరి పున్నట్లయితే – ప్రజా క్షేమం కోసము ప్రభుత్వం సహాయపడ టమేకాక అవసరమైతే, ప్రత్యేక ఉద్యోగిని సంపి తగిన సలహాలు యిప్పించ వలసిందిగా కోరుతున్నాము.

పట్టణంలోని ఆక్రమణలు ఎక్కువగుటచే రహదారులకు ఆటంకం కలిగి ప్రమాదాలు జరుగుచున్నవి. ఈ ఆక్రమణలను తొలగించుటకు సబ్‌కలెక్టరుకు మాత్రమే పూరుదుచే మున్సిపల్ కమిషనర్లు ఏమీ చేయలేకపోవుచున్నారు. ఈ హక్కు మున్సిపల్ కమిషనర్లకు కూడా వర్తించేటట్లు చట్టాన్ని సవరించాలి."

మంత్రిణి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి అధ్యక్షతవహించారు.

శ్రీ సూర్యనారాయణ సభను ప్రారంభించారు. సంఘ్యక్షులు శ్రీ టి. వి. సుబ్బారావు దా॥ అంబేద్కర్ జీవితంలోని ప్రముఖ ఘట్టాల్ని తెలిపారు. విమ్మల సంఘ కార్యదర్శి శ్రీ సి. పి. మూర్తి డాక్టర్ అంబేద్కర్ సాంఘిక, రాజకీయ, మత విద్యా రంగములలో వహించిన పాత్రను అంతర్జాతీయంగా వాని ప్రాముఖ్యతను వివరించారు.

ఎన్. జి. ఓ.ల భార్యలపై మంత్రి విసురు

ఆర్యా.

24-4-61 తేదీగల తమ పత్రికాముఖమున వెలువడిన ముఖ్యమంత్రివర్యులు శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారి విజయనగర ప్రసంగమును చూచి చాల ఆందోళన చెందినాను. వారు తమ ప్రసంగములో నాగార్జునసెడ్ ఉద్యోగుల భార్యలను గూర్చి అనిన మాటలు మహాపరాధమని, తెల్లదొరలు మనదేశమును విడిపెళ్ళినతరువాత వారిపేరొక్కొడుమంది గొప్ప అధికారుల భార్యల విషయంలో తప్ప 'దొరసాని' ఆపు పదము ఉపయోగింపబడుటలేదు, సాధారణ ఆఫీసర్ల భార్యలను 'అమ్మగారు' అని మాత్రమే పిలుచుచున్నారు

ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రము తమ ఉద్యోగులకు ఆలవెన్సులు ఎక్కువ చేయుచుండగా, తమ ఉద్యోగుల బాగోగులను గుర్తించలేని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆలవెన్సులు ఎక్కువ చేయలేకపోయినను, వారి గుమాస్తాల భార్యలను 'దొరసాని'లను చేసినది.

మేమెంత బాధ వహించున్నను ప్రభుత్వమువారి అసమర్థతనుగురించి ఒక మాట్లై వమ ఇదివరలో చేమవియుండలేదు. అసహ్యుడైన భర్తమగూర్చి భార్య ఎట్లు తలచునో తమకు కడువుండి ఐదుపెట్టలేనియజమానిని గూర్చి ఉద్యోగస్తులూ అట్లే తలచును. అయినను యస్. జి. ఓలు వడ్డతికి కట్టుబడి ప్రభుత్వముయొక్క వరువు నిలబెట్టుటకుప్రయత్నించుచున్నారు. మంత్రివర్యులుమమ్మగూర్చి "ఏడ బయటకు రానిచో ఎట్లు జరుగును?" అని వెలిబుచ్చినారు. ఇతరదేశములలో స్త్రీలు గాని పురుషులుగాని తమ తీరికసమయములలో ఎక్కువైనను ఫ్యాక్టరీలో పనిచేసి రట్టు సంపాదించుకోనవచ్చును. కావి మన ప్రభుత్వమువారి సహకారరాహిత్యముగా చెప్పుకోదగ్గ ఒక్క పరిశ్రమగూడలేదే: ఇతర రాష్ట్రములలో అనేక పరిశ్రమలు అభివృద్ధి చెందుచుండగా మనకు మాత్రం ధిల్లీవారు దయదలచి ఇచ్చిన పరిశ్రమలు ఒకటో, రెండో తప్పమరిలేవుగదా. మైన తమ భార్యాసమానవడికిగు యస్.జీ.ఓలు భాధ్యంచి "కాంట్రడుటాలు" పెట్టిరిగదా: దరలను ఆదుపులో పెట్టుటకు చేకాక పోగా, కేవలము మమ్మ అవమానము చేయుటకు ప్రభుత్వము నిశ్చయించినదేమో! అపును మేము మాత్రమే గదా వారి లోకువ!!

ఇట్లు
"ఒక యస్. జి. ఓ భార్య"
అనంతపురము.

తెలుగు

కోరింత దగ్గు అనే కక్కాయ దగ్గుకు

స్టాకువారి కొంగ మ్రుక్కు మందు ప్రాణదానమిచ్చును. పిల్లలకు సింగపిండు కోరింత దగ్గుకు విరహాయకరమైన మందు. 8 ఔషధాన్నములు పోవల యుననియేమాత్రవద్దు. 8 రోజులలో తప్పక గుణమిచ్చును. ఆంధ్రలో ఆన్ని మండల షాపులలో దొరకును.

జి. ఎన్. స్టియర్స్ & కో.,
మద్రాసు-1.

ఆంధ్రప్రదేశ్ ఏ సోల్ డిస్ట్రి బ్యూటర్స్.

"REVENUE TESTS : Andhra pradesh. Questions/Answers Part I. 1st & 2nd papers, Each Rs 5/- Apply
ACCOUNT TEST INSTITUTE, MADRAS-8."

పుష్పలత సౌందర్యరహస్యం
లక్ష్ నాచర్మసౌందర్యమునకు దివ్యమైనది!?

లక్ష్ టాయిలెట్ సబ్బు
సినిమాతారలకు
సౌందర్యమునిచ్చే సబ్బు

తెలుపుటలో, కొలుగులోనూ వున్నది.
లక్ష్ లిమిటెడ్

ఎన్నో ఏళ్లు నమ్మకముగా పని చేయుటకు
12 హెచ్. పి. - 650 ఆర్. పి. ఎమ్.
లిస్టర్ ఇంజను



ప్రపంచమంలో అన్ని దేశములలోని వ్యవసాయి దారులచే మరియు పారిశ్రామికవేత్తలచే లిస్టర్ 12-2 ఆయిల్ ఇంజను నమ్మకముగా పనిచేస్తూ దని పేరు గాంచింది.

సెన్సర్స్ ఆర్.ఎ లిస్టర్ ఆండ్ కంపెనీ లిమిటెడ్ వారి వైసెన్సు క్రింద యివ్వబడు యీ ఇంజనును సెన్సర్స్ లక్ష్మీరతన్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ భారతదేశములో తయారుచేస్తున్నారు.

అమ్మకము తరువాత వీటికి సర్వీసుచేయుటకు, విడి భాగములను అందచేయుటకు వాల్టాస్ వారికి ఒక ప్రత్యేకమైన విభాగము కలదు.

ఈ 4-స్ట్రోక్ ఇంజనుయొక్క నిర్మాణము చాల తేలికైనది. ఇది పీకుట తక్కువైనది. దీని గరిష్ట మైన స్పీడ్ 650 ఆర్. పి. ఎమ్. మాత్రమే. ఇది క్రూడ్ ఆయిల్‌మీద పనిచేస్తుంది. దీనిని నడుపుట సులభము మరియు నడుపుటకయ్యే ఖర్చుతక్కువ.

దీనిని ఈ క్రింది పనులకు ఉపయోగించవచ్చును:
• వ్యవసాయపు పనులు • యంత్రపు నాగళ్లు • ఎలక్ట్రిక్ జెనరేటర్స్ • కాంక్రీట్ మిక్సర్స్
• కంపను కోసే మిల్లులు • యంత్రగానుగలు • పంపులు • పిండి మరలు • ముగ్గములు
• కట్టడపు పనులకైన 'హాయిస్ట్స్'

VOLTAS వాల్టాస్ లిమిటెడ్, హెడ్ ఆఫీసు: బొంబాయి-1.
115-116, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
87/డి, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
ఆధరైజ్‌డ్ డిస్ట్రిబ్యూటర్లు: కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, విజయవాడ.
శ్రీ భాస్కర ఆటోమొబైల్స్ & జనరల్ ఏజెన్సీస్, శ్రీ రామవాస్ బిల్డింగ్, కాకినాడ. సరస్వతీ ఏజెన్సీస్, నెల్లూరు.

"పారిశ్రామిక మనస్తత్వం తెలుగు ప్రజల కవసరం"

నర్సాపురంలో ముఖ్యమంత్రి ప్రసంగం

నర్సాపురం, మే 8

ముఖ్యమంత్రిశ్రీబ్రహ్మానందరెడ్డి-మున్సిపల్ శాఖమంత్రిశ్రీఅలపాటివెంకట్రామయ్యగార్లకు పట్టిమ గోదావరిజిల్లా నర్సాపురం మున్సిపల్ కౌన్సిల్‌వారు పన్మానం చేశారు. మొబ్బుపు బ్లాక్ భవనాలకు ప్రారంభోత్సవం చేయుటకు వెళుతూనిన్న వీరునర్సాపురంలో ఈసన్మానం అందుకొన్నారు.

ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభకు డాక్టరు పొన్నవల్లి సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించారు. సభలో టి. వి. రత్నం గారిచే రచించబడిన "ఆంధ్రశ్రీ అల్లూరి"అనే గ్రంథం ముఖ్యమంత్రిగారికే అవిష్కరింప బడింది.

నర్సాపురం పట్టణానికి మంచినీటి సౌకర్యం నిమిత్తం, మార్కెట్టు భవనాలకు రుణసౌకర్యం కలిగించుటకు ఆంపాటి వెంకట్రామయ్యగారు సముచిత వెల్లడించారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ శేవలం వ్యవసాయిక ప్రాంతంగానేకాక, పారిశ్రామికంగా అభివృద్ధిచేయుటకు కృషిజరుగుతున్నది. పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంచేయు కృషికి ధనపంతులు తోడ్పాటుకావాలి. కేవలం భూమిపై పెట్టుబడిపెట్టే ఆలోచనకన్న వెచ్చించి-మధ్యతరగతి పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలి. ఈ పని ఏవరికిల్లాసాధ్యంకాకపోతే కొంతమందికిల్లి కోఆపరేటివ్ పద్ధతిపై పరిశ్రమలు స్థాపించుటకు పూనుకోవాలి. ఆటుపంటి దానికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తూవుంది. దట్టమైన భూమిలోదాచిన నోట్లు బ్రాగ్రత్తచేసిన వీమీ ప్రమోజనంలేదు. డబ్బు తో పిల్లల్ని చెట్టిందాలి. కొత్తగాదెం, పీలేరు, వగైరా ప్రాజక్టులద్వారా చాలా విద్యుచ్ఛక్తి వస్తుంది. కాబట్టి పారిశ్రామికంగా ముందుకు సడవండి.ఇది చాలా ముఖ్యం. ఔ పరిశ్రమలవారికి ఉద్యోగావకాశాలు కలుగజేయడానికి ఇదే మార్గం. మన ప్రక్క రాష్ట్రం మద్రాసులో ఇలాంటి సౌంతహారవ పెట్టుబడిదార్లసుండి పచ్చింది. ప్రభుత్వం దానికి తగిన ప్రోత్సాహం ఇచ్చింది. ఆ రాష్ట్రం అందుచే చూశోగమించింది. ప్రభుత్వం దృష్టిలో రూరల్ ప్రాజెక్టులకు సంబంధించినపథకం వున్నది.వెంటనుమాను ట్లాపులకు సంబంధించిన సెంటరులో 20 వేల రూపాయలతో తగ్గని పెద్దబుడితో పరిశ్రమలు పెట్టుటకు ఆలోచిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ అన్నివనరులు కలిగిన రాష్ట్రం. మనం కష్టపడి ఈ వనరుల్ని వలవంతం చేసుకోవాలి. అందరి సమస్యలను చేము సానుభూతితో చూస్తూన్నాం. మీరు హృదయం వున్నది. అయితే ఆన్నీ ఒక్కసారే పరిష్కారం కావు. ఓపిక అవసరం. చేసిపుండాలి. ఏట్లా, ఎలాగా స్టాయిల్లో తెలుగు అమలు జరగాలని నా ఆభిప్రాయం.ఉద్యోగార్హతకు 3 వ ఫారం ఆటంకం కారాదు. విద్యాబిద్యుర్వు క్రీకై ఎక్కువ ధనం వెచ్చిస్తున్నాం. దానికి ప్రజల తో ద్వాటు, త్యాగం అవసరం అన్నాడు.

ఉండ్రాజవరంలో గేపుపీల్ చర్మా శిక్షణాలయం

ఉండ్రాజవరం, మే 12

తణుకుతాలూకా ఉండ్రాజవరం గ్రామంలో స్థానిక సహకారమంతో ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన గేరు పీల్ చర్మా శిక్షణాలయము పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయు సంఘ కార్యదర్శి శ్రీ తంగిరాల వెంకట సూర్యనారాయణగారిచే ప్రారంభించబడినది.

ఈ సందర్భంలో జరిగిన సమావేశం కుమారి పి. విజయలక్ష్మి ప్రార్థనతో ప్రారంభమైంది. సమావేశమునకు ఆంధ్రగ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి తమిళ కేంద్ర మేనేజరు శ్రీ అనంతాచార్యులుగారు అధ్యక్షతవహించారు. సాదరబాధకాల గతంలోని అంబర్ చర్మాకు ప్రస్తుతం నడుస

4 విశాలాంధ్ర
15—5—64 శుక్రవారం

కేడియో

శనివారం, మే 16
శక 1886 వైశాఖ 26

విజయవాడ

357.1 మీ (340 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని - శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం; 7-00 తె. వా: 7-15 ప్రసార విశేషాలు; 7-20 సంగీత శిక్షణ; 7-30 వార్తావ్యవహారం; 8-00 ఆం. వా: 8-15 ప్రాంతీయ; 8-30 సౌందర్యలహరి; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వేణువు; 1-30 వార్తలు - వ్యాఖ్యాలు; 1-40 హిం. వా: 1-50 తె. వా; 2-00 టొమ్మరిల్లు; 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం.వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 వ్యవసాయోత్పత్తికి విద్యుచ్ఛక్తి - ప్రసంగం; ఈ నెల పాట; 7-45 హై. రిలే; 8-00 శ్రోతలు కోరిన పాటలు; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-45 లలిత సంగీతం; 9-30 ప్రస్తుతాశం; 9-00 ఆం. వా: 9-15 ఆంధ్ర ఔను; 9-25 వెల్లెపాట; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11-00 ఆం. వా: 11-05 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఏ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం; 7-00 తె. వా: 7-15 సంకీర్తనం; 7-30 వాద్యబృందగానం; 7-45 భక్తి సంగీత; 8-00 ఆం. వా: 8-15 విజయవాడవలె; 8-30 సౌందర్య లహరి; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 ఎన్. సిహెచ్. సత్యనారాయణ; 1-30 సీహారిక: వార్తా చిత్రం విలయ విద్వాంసులు; 1-40 హిం. వా; 1-50 తె. వా: 2-00 హై. ది. వలె; 2-10 ఉ. వా: 2-20 హై. ది. వలె; 2-30 సమాప్తి.

3-30 బాలానందం; 4-00 సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 వసంత: 7-00 తె. వా: 7-15 ఫుట్: శోకలల ఉత్తరాంతం - జానపదులు (ఉర్దూ); 7-30 చిత్రసీమ; 7-45 నిత్యకృతి: వాటిక; 8-00 వ్రసంగం (ఉర్దూ); 8-10 హై.ది.వలె; 8-30 రేడియో మ్యూరిల్; 8-40 విరామ సంగీతం; 8-45 ఈమాసపు పాట; 8-50 విరామ సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా: 9-15 ఉ. వా: 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11-00 ఆం. వా: 11-05 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 మంచి రాత్రి 9-30 వరకు

33.42 మీ (8955 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6.30 హై. ఏ. వలె: 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ వలె: 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ వలె: 2.00 వాతావరణ సూదన, మీనాక్షి రాఘవన్; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ. వలె: 8-00 మీనాక్షి రాఘవన్; 8-30 హై. ఎ. వలె: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 హై. ఎ. వలె: 41-05 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 ఆం. వా: 6-45 పంగళ గానం: 7-00 తె. వా: 7-15 సుప్రభాతం - సంస్కృత కార్యక్రమం; 7-30 ప. ఎ. వలె: 8-00 ఆం. వా: 8-15 సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై
41.80 మ. 7180 కిలోసై

1-00 కదంబం; 1-30 ఆం. వా: 1-40 గీతపంజరి: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

3-30 ముత్తుక్కువియల్; 4-20 పిల్లలకు; 5-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం. వా: 6-05 ప. ఎ. వలె; 6-20 వాతావరణసూదన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్మిక ప్రపంచం; 6-35 కారినెట్; 7-00 తె. వా: 7-15 సంగీతమాల; 7-30 కర్ణాటక సంగీతం; 8-15 నాటకమ్మాటర్‌గా; 8-30 భక్తిరంజని; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లప్రసంగం; 9-30 ఆంగ్లప్రసంగం; 9-40 విరామసంగీతం; 9-45 పాశ్చాత్య సంగీతం; 11-00 ఆం.వా; 11-05 సమాప్తి - జన గణ మన.

గుంటూరు జిల్లా కాట్ల పంచాయతీ సమితి మేరియా ప్రాథమికోపాధ్యాయులు తమ సంపు కార్యాలయంలో వి. యు. ఓ శ్రీ చక్రవరరావు గారి అభ్యుదయము ని మితి అభ్యుదయానికి వీడ్కోలు సన్మానం యిచ్చారు.

ఆఫ్రో - ఆసియన్ దేశాల వ్యవసాయాభివృద్ధికి సోవియట్ యూనియన్ చేస్తున్న సహాయం

తరుణ ఆసియా, ఆఫ్రికా దేశాలతో సోవియట్ మైత్రి, ఆర్థిక సహకారం, అటోటి కాదు. మరి అనేక రంగాలలో ఈ సహకారం కొనసాగుతూ వస్తోంది. ఎన్. ఎస్. కృశ్చేవ్ చెప్పినట్లు "ఆసియా, ఆఫ్రికా దేశాలకు సోవియట్ యూనియన్ ఇచ్చే ఆర్థిక, సాంకేతిక సహకారం, ఆదేశాలు, మెరుకబడియున్న పరిస్థితికి, దారిద్ర్యానికి, వ్యాధులకు, నిరక్షరాస్యతకు వ్యతిరేకంగా సాగించే పోరాటానికి హృదయపూర్వకంగా సాయపడాలన్న అభిలాషతోనే ఇవ్వబడుతోంది. ఆసియా, ఆఫ్రికా దేశాలకు మేమిస్తున్న సహకారం. పీడిత ప్రజలు సాగించే సామ్రాజ్య వ్యతిరేక విముక్తి ఉద్యమానికి మే మెల్లప్పుడూ ఎత్తెత్తుచూపే ఇచ్చే సోదర ప్రోత్సాహానికి న్యాయానుసారమైనదే."

సోవియట్ యూనియన్ ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న 23 దేశాలకు ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందజేస్తోంది. అనేక పారిశ్రామిక, వ్యవసాయ తదితర ముఖ్యమైన సంస్థల నిర్మాణానికి తోడ్పడుతోంది. వారి ఆర్థిక స్వాతంత్ర్యానికి పునాదులను వేయడం కోసం యీ సహాయం చేస్తోంది. వేలకొలది సోవియట్ నిపుణులు ఆసియా, ఆఫ్రికా దేశాలలో పనిచేస్తున్నారు, వారు వైన చెప్పిన సంస్థలను నెలకొల్పడానికి సహాయపడుతున్నారు. ఆర్థిక, సాంకేతిక సమస్యలపై స్థానిక నిపుణులకు సలహాలివ్వడానికి, స్థానిక కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి కూడా తోడ్పడుతున్నారు.

భారతదేశానికి, ఇతర ఆసియాదేశాలకు సహాయం

వలకరమైన వ్యవసాయము, నీటి వనరు లను రసాయనిక ఎరువులను ఎక్కువచేయడం ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థలను నిర్మించడంవైన కూడా అత్యంత శ్రద్ధవహించబడుతోంది. ఈ విషయంలో సోవియట్ సహాయాన్ని పొందుతున్న 17 దేశాలలో భారతదేశం ఒకటి. రాజస్థాన్‌లోని నూరంఘర్‌లో పెద్ద ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం నెలకొల్పబడింది. సోవియట్ యూనియన్‌మండి బహుమతిగా స్వీకరించబడిన అధునిక వ్యవసాయ యంత్రాల సహాయంతో అది కొనసాగుతోంది.

ఇండోనేషియాకు అందజేయ బడుతున్న సహాయం ప్రధానంగా, యంత్రాల సహాయంతో వరి పండించే రెండు పెద్ద వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడంలో సాంకేతిక సహాయాన్ని వ్యవసాయంలో సాంకేతిక సహాయాన్ని వ్యవహారంలో సాంకేతిక సహాయాన్ని వ్యవహారంలో సాంకేతిక సహాయాన్ని వ్యవహార

సమష్టి నాయకత్వ విధానానికి చైనా నాయకుల తిరస్కృతి

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికకు ఇదే కారణమని శ్రీ భూపేష్‌గుప్త వివరణ

భారత కమ్యూనిస్టు పార్టీ ఐక్యతను కాపాడాలని సభ్యులకు విజ్ఞప్తి

కలకత్తా, మే 13

1960 మాస్కో తీర్మానంలో పొందువరచిన సమష్టి నాయకత్వ విధానాన్ని చైనా కమ్యూనిస్టు నాయకులు త్రోసిరాజనడం వలననే నేడు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక వీర్పడిందని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త నేడిక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

కమ్యూనిస్టు పార్టీ ఐక్యతను కాపాడవలసిందని పార్టీ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ సభ్యులను చీలదీయడానికంటే వారిని ఐక్యపరచే అంశాలే ఎక్కువగా ఉన్నాయని ఆయనన్నారు.

పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ గుప్త, పార్టీలో చీలిక అభివృద్ధిని విరోధులకు మాత్రం బలం చేకూర్చుతుందనీ, దేశంలోని ప్రజాస్వామిక శక్తులను బలహీన పర్చుతుందనీ చెప్పారు గత మేనెలలో ఢిల్లీలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో 32 మంది కౌన్సిల్ సభ్యులను వ్యవేంత్ చేయవలసి వచ్చిన పరిస్థితి ఏర్పడటం తాత్విక విభేదాలకు ఐక్య పోరు సంపదన తుది రూపమిస్తుంది. ఈ సంపదనలో శ్రీయుతులు ముగ్దుం మొహియుద్దీన్, కె. యల్. మహేంద్ర గార్లు పార్టీ ప్రతినిధులుగా వున్నారు.

జంటనగరాల మున్సిపల్ ఎన్నికలు

కమ్యూనిస్టు అభ్యర్థుల నిర్ణయం

హైదరాబాద్, మే 12

హైదరాబాద్ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈనెల 9 వ తేదీన ఇక్కడ జరిగింది. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థుల విజయానికి గురించి ఈ సమావేశం చర్చించింది. అభ్యర్థుల ఖరారుకు ఐక్య పోర సంపదన తుది రూపమిస్తుంది. ఈ సంపదనలో శ్రీయుతులు ముగ్దుం మొహియుద్దీన్, కె. యల్. మహేంద్ర గార్లు పార్టీ ప్రతినిధులుగా వున్నారు.

పోటీపార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై శిక్షణా చర్యలు

కొంత మంది పట్టణసమితి సభ్యులు పోటీపార్టీ ఏర్పాటుచేసే నిమిత్తం శ్రీ సుందరయ్యగారి కార్యకలాపాలపట్ల హాజరం కావించే కార్యక్రమాన్ని చేపట్టడాన్నికార్యవర్గం తీవ్రంగా పరిగణించింది.

సమితి సభ్యులు ముగ్దుం శ్రీయుతులు టి. పి. కృష్ణన్ నాయర్, కె. శ్రీనివాసరావు సి. రామన్ నాయర్లు సమితి నుండి వెన్నెండుచేసిన శ్రీ సాంబమూర్తిలో కలిసి పార్టికి వ్యతిరేకంగా పోటీ సమావేశాన్ని ఏర్పాటుచేయడంలో ప్రముఖపాత్ర వహించారు. మరో పట్టణ సమితి సభ్యుడు శ్రీ నలాం షాహెడీ ఈ పోటీ సమావేశానికి అధ్యక్షత వహించాడు. వీరి నలుగురిని పార్టినుండి బర్తరఫ్ చేయవలసిందిగా పట్టణ సమితికి సిఫారసు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది. ఈ విషయాన్ని చర్చించి నిర్ణయించడానికి పట్టణ సమితి ఈనెల 19 వ తేదీన సమావేశమౌతుంది. మున్సిపల్ ఎన్నికలలో పార్టి లక్ష్యానుగుణించడానికి ఈ సమావేశం నిర్ణయిస్తుంది.

కేరళ కాంగ్రెస్ వ్యవహారాలు

శ్రీ మాధవన్ నాయర్‌ను అధ్యక్షుడుగా ఉండమని శ్రీ నందా సూచన

తిరువనంతపురం, మే 13

వచ్చే సంవత్సరంలో జరిగే సాధారణ ఎన్నికలలక్ష్యాన్ని కేరళ కాంగ్రెస్‌కు సవర్ణవంత మైన నాయకత్వం ఉండాల్సి ఉందని కేంద్ర హో. శాఖామంత్రి శ్రీ జి.ఎల్. నందా నేడిక్కడ తెలియజేశారు.

గత రెండురోజులుగా శ్రీ నందా రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులతోనూ, ఇతర రాజకీయ పార్టీల నాయకులతోనూ చర్చలు జరిపారు. బొంబాయి వెళ్ళడానికి ముందు నేటి మధ్యాహ్నం శ్రీ నందా పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఫై విషయం చెప్పారు.

శ్రీ కె. పి. మాధవన్ నాయర్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉంటారని భావిస్తున్నానన్నారు. (శ్రీ మాధవన్ నాయర్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చారు.) ఈ ఉదయం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడినప్పుడు, అధ్యక్షపదవిని కొనసాగించవలసిందిగా శ్రీ మాధవన్ నాయర్‌ను కోరానని శ్రీ నందా తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలుకూడా అధ్యక్షపదవిని కొనసాగించవలసిందిగా గట్టిగా నిజ్ఞప్తి చేశారని కూడా శ్రీ నందా చెప్పారు.

ఇందుపై శ్రీ మాధవన్ నాయర్ ఏమన్నారని అడిగిన ప్రశ్నకు, సవ్వి ఉండుకున్నారని శ్రీ నందా తెలియజేశారు. సమావేశంలో శ్రీ మాధవన్ నాయర్‌కూడా పాల్గొన్నారు.

శ్రీ చాకో తాను మాట్లాడానని, కాంగ్రెస్‌లో ఐక్యతకొరకు, కాంగ్రెస్ విజయానికి ఆయన కృషిచేస్తారని నమ్ముతున్నానని శ్రీ నందా తెలియజేశారు.

కాంగ్రెస్ తన అధికారాన్ని విరిబెట్టుకోవాల్సి ఉందనీ, అందుకుగాను ప్రజల క్షేమం కొరకు తనశక్తికిమించి కృషి చేస్తుందనీ, చిన్ని విషయాలను మరచిపోవాలనీ, సంస్థ ప్రధానమనీ శ్రీ నందా తెలియ జేశారు.

శ్రీ చాకో తిరిగి మంత్రి కర్తంలో చేరారా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆయనకే మంత్రివర్గంలో చేరాలని లేదనీ, సంస్థకొరకు కృషి చేస్తారని తలుస్తున్నానని శ్రీ నందా చెప్పారు.

ఉద్యోగార విషయంలో కుంతత్వం పనిచేస్తోందన్న ఆరోపణలకు సమాధానం చెబుతూ, ఆబుబండి పోరబ్బులు ప్రబలితే ఉద్యోగం నైతిక శక్తి నశిస్తుందనీ, ఉద్యోగం, రాజకీయం, లేక కుల శక్తులను అతీతంగా పనిచేయటానికి అవకాశం ఉండాలనీ, అవినీతికి పాల్పడిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవటానికి, ప్రజాకక్షలు ప్రభావానికి లోను కాకూడదనీ శ్రీ నందా చెప్పారు.

సోవియట్ రష్యా-చైనాల మధ్య విభేదాలకు, భారత-పాక సమస్య ప్రధాన కారణాలలో ఒక దున్నాయి. పరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవలని సోవియట్ యూనియన్ చేసిన సూచనను పెదపెవిని పెట్టిం దన్నారు.

నూలు వస్త్రాల ధరల సమస్య

ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయంచేసే సూచన

న్యూఢిల్లీ, మే 13

నూలు వస్త్రాల ధరల సమస్యపై భారత ప్రభుత్వం ఒకటి లేక రెండు మాసాల్లో ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది.

భారత నూలుమిల్లుల సమాఖ్య ప్రతినిధి వర్గం ప్రణాళికా సంఘాన్ని యిటీవల కలుసుకొని, యిచ్ఛాపూర్వక ధరల కంట్రోలు పథకాన్ని రద్దు చేయమని కోరింది. ఈ పథకం సరిగా పనిచేయలేదని సమాఖ్య వారి అభిప్రాయం. దీనికి బదులుగా స్టాండర్డ్ వస్త్రం తయారుకు కొంత కాలం నిర్ణయించడానికి, ప్రభుత్వం దాని మిదురలకు ఏర్పాట్లు చేస్తే, మీరు అంగీకరించారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో దేశంలో వస్త్రాల కొరతనింగు ఉన్నప్పుడు స్టాండర్డ్ వస్త్రం విషయకాక పెద్దమొత్తంలో వివిధ రకాలు ఉండిపోయింది.

ఇచ్ఛాపూర్వక కంట్రోలు పథకం ప్రవేశపెట్టినవరువాత, మాదవస్త్రాల ధరల సమస్యను టారిఫ్ కమిషన్‌కు నివేదించారు. ధరల నిర్ణయవిషయంలో ఈకమిషన్ ఒకసూత్రాన్ని సూచించింది. కొన్ని మాసాలుగా యీ సూత్రం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఈ సూత్రాన్ని అంగీకరిస్తే, కొన్నిరకాల నూలు వస్త్రాల ధరలు పెరుగుతాయి, మరి కొన్ని రకాల ధరలు తగ్గుతాయని తెలుస్తోంది.

జీవనవ్యయసూచిక నిర్ణయించడంలో వస్త్రాల ధర ప్రధానమైనది గాబట్టి, కొత్త ధరలు ఖినియోగదారునకు, మిల్లులవారికి, ఉభయులకు మీయిగా ఉండేటట్లు నిర్ణయించాలని ప్రభుత్వం భావిస్తోంది.

పరిశ్రమల మంత్రిత్వశాఖ, ఆర్థికమంత్రిత్వ శాఖతోనూ, ప్రణాళిక సంఘంతోనూ త్వరలో చర్చించి ఒక నిర్ణయం చేస్తుంది.

ఐరన్ ధరలు తగ్గించవద్దు

బీహార్ ముంత మగుమతి అమ్మే సూచన

పాట్నా, మే 12

ఆరబిమ్ము ఎగుమతిద్వారా విదేశీ ద్రవ్య మార్జనం సంపాదించే అవకాశం బీహార్ రాష్ట్రానికి ఉన్నదనే దాడాదా ఉంది. ఇప్పటికే బీహార్ రాష్ట్రం లక్ష్యం, సైదా, జపు నార ఎగుమతుల ద్వారా విదేశీ ద్రవ్య మార్జనం సంపాదించుకోంది.

ప్రపంచ దెందిన "పందోనా" రకం ఆరబిమ్ము చిగుపులకి జపాన్ అంగీకరించిన్నట్లు ఆధికారికంగా తెలిసింది. జపాన్ వ్యవసాయ మంత్రిత్వశాఖ అధికారితోపాటు ఇద్దరు వ్యవసాయ నిపుణులు హజీపూర్‌లోని ఆరబిమ్ము వండించే ప్రాంతం చూడానికి జూన్ మొదటివారంలో వస్తున్నారని కూడా తెలిసింది.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ యీ విషయంలో చొరవ తీసుకొని కృషిచేసింది.

పర్కింగ్ జర్నలిస్టులకు తాత్కాలిక సౌయం

ప. గో. జిల్లా కలెక్టరుపద్దుర ాయ బారం

ఏలూరు, మే 11

అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ఆదేశానుసారం, పశ్చిమ గోదావరి జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యాన "తాత్కాలిక సహాయార్థభవనం" జరపబడింది.

కేంద్రప్రభుత్వం వియమించిన వర్కింగ్ జర్నలిస్టుల వేజ్‌బోర్డు పరిశీలనజరిపి, నిర్ణయాలను ప్రకటించేలోపల తాత్కాలిక సహాయాన్ని అందచేయ వలసినదిగా కోరుతూ, కేంద్ర ప్రభుత్వానికి జిల్లాకలెక్టరుద్వారా విజ్ఞప్తిచేయాలని అందజేశారు.

రాయబార పర్వంతో ముగుస్తూ, తన సహాయ సానుభూతుల సందజేయుగలసని జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్ తెలియజేశారు.

సభలు-సమావేశాలు

నర్సాపురం పట్టణ యువజనసంఘ కార్యవర్గ సమావేశం మే నెల 16 వ తేదీన ఉదయం 12 గంటలకు నిడదవోలులో జరుగుతుంది. సమావేశానికి ప్రదేశ్ యువజన సమాజ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావుగారు హాజరు అవుతారు. తప్పక సభ్యులందరూ హాజరు కావలసిందిగా జిల్లా కార్యదర్శి శ్రీ ఐ. యస్. రాజు కోరుతున్నారు.

గోదావరిపై రైలురోడ్డు బ్రిడ్జికి కేంద్రం విముఖత

పాలకొల్లు పౌర సన్మానసభలో ప్రదేశ ముఖ్యమంత్రి వివరణ

పాలకొల్లు, మే 12

"కేంద్రప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ మోరార్జీ దేశాయ్ గోదావరిపై రైలురోడ్డుతోనే రోడ్డు మరం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"మన మిగ్‌రోడ్డు శాఖామంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి మొన్నదిల్లీ వెళ్ళి కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారితో యీ విషయమై చర్చిస్తూ ఆ బ్రిడ్జికి అయ్యే 2 కోట్ల రూపాయిలకుగాను ఆంధ్ర వాటాలో 1 కోటి యిస్తామని, మిగతా కోటి కేంద్రం భరించవలసిందిగా కోరారు. ఇది కేవలం రాజమండ్రికే ప్రయోజనం కాదు, తూర్పు, పశ్చిమ గోదావరులకే ప్రయోజనం కాదు, కలకత్తా - మద్రాసులమధ్య సరాసరి రాకపోకలకు ఉపయోగపడు జాతీయ ప్రయోజనంగల రాస్తా. దీనిని జాతీయ బ్రిడ్జిగా గుర్తించమని కోరి వున్నారు. అయినప్పటికీ సాధ్యంకాదనే ధోరణిలో వారు జవాబు ఇచ్చారట. మనం అనేక యిబ్బందులు పడుచున్నప్పటికి 1 కోటి రూపాయలు కేంద్రం భరించడలేదనడం దారా అశ్చర్యం. అందులోనూ ఒక్కసారే ఖర్చు చేయాల్సిన పని లేదు. 3 సంవత్సరాల కాలంలో ఈ సొమ్ము ఖర్చు పెట్టాల్సి వుంది. అయినా మనం మనవట్టు వదలలేదు. ఇంకా అనేక విధాలుగా ప్రయత్నిస్తాం. సాధించగలమనే నమ్ముచున్నాం ఈ విషయం యింకా ఎక్కడా ప్రకటించక పోయినప్పటికీ యిక్కడ చెప్పడం తప్పలేదు" శ్రీ బ్రహ్మానందరెడ్డి తమకు పాలకొల్లు మున్సిపల్‌కౌన్సిల్ ఏర్పాటుచేసిన పౌరసన్మానసభలో వై విషయం ఆసుపరివారించారు. మున్సిపల్‌చైర్‌మన్ శ్రీ పోడి శెట్టి సూర్యారావుగారి అధ్యక్షతను యీ సభ జరిగింది. మున్సిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారుకూడా యీ సభలో ప్రసంగించారు. తానసన్మత్యులైన శ్రీ ఆద్దేపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీపరకాల శేషావతారం, శ్రీ సి. ఎస్. మూర్తి రాజు, శ్రీ నాచు వెంకట్రామయ్య, జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ విజయనర్సింహారాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, పురప్రముఖులు హాజరయినారు. కౌంటర్ చైర్మన్ శ్రీ పోడిశెట్టి సూర్యారావుగారు సన్మాన పత్రాలను సమర్పించారు. అందులో మున్సిపాల్టీ కోరిన కోరికలకు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారి తగినరీతిని సమాధానం యిచ్చినతనంతరం వైస్‌చైర్‌మన్ శ్రీ బొండాడ వెంకట్రాజుగారు వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

ఆ తరువాత మున్సిపల్ హైస్కూలులో ప్రభుత్వ సహాయంతో నిర్మించబడిన శ్రీ పోడిశెట్టి సూర్యారావు సైన్సుబ్లాకును శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిచే ప్రారంభోత్సవం జరుపబడినది.

సూడాన్ అధ్యక్షులు పాకిస్తాన్ రాక

కరాచీలో ఘన స్వాగతం

కరాచీ, మే 13

సూడాన్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్ పరికి ఇబ్రహీం అబ్బాద్ నేటి ఉదయం యిచ్చటకు వచ్చినప్పుడు ఘనమైన స్వాగతం యిచ్చారు. ఆయన పాకిస్తాన్‌లో మూడు రోజుల పాటు అధికార హోదాలో పర్యటిస్తారు.

పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, ముగ్గురు మంత్రులు సూడాన్ అధ్యక్షునికి స్వాగతం యిచ్చారు. సూడాన్ అధ్యక్షునితో బాటు 23 గ్రుపు సభ్యులతోకూడిన ఒక బృందం వచ్చింది. వీరిలో నలుగురు మంత్రులు, నలుగురు సీనియర్ సభ్యులుకూడా వున్నారు.

సూడాన్ అధ్యక్షులు అబ్బాద్ పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌ల మధ్య నేటి మధ్యాహ్నం, ఉభయులకు ఆసక్తి కలిగిన విషయాలపై సాధారణ చర్చలు ప్రారంభమైనాయి. ఈ చర్చలు సుమారు రెండు గంటలపాటు జరిగాయి. రేపు సాయంత్రం తిరిగి చర్చలు కొనసాగిస్తారు.

చర్చల అనంతరం అధ్యక్షులు అబ్బాద్, కరాచీలోని ఆరబ్, ఆఫ్రికా దేశాల రాయబార వర్గాల నాయకులను తమ సొంత గౌరవార్థం యిచ్చినట్లు తెలుస్తోంది.

బొంబాయిలో శ్రీ కామరాజ్‌కు ఘన స్వాగతం

బొంబాయి, మే 13

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేటి సాయంత్రం యిచ్చటకు వచ్చినప్పుడు గొప్ప స్వాగతం యిచ్చారు.

కాంగ్రెస్ అధ్యక్షులకి స్వాగతమివ్వటానికి బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ విద్యుత్‌కాయా ఎలక్ట్రిసిస్ రైల్వేస్టేషన్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

పరిశీలనకు కొందరిని నియమించింది. 1964 జూలై 1 కల్లా కూళాయా, ధుర్కుండాలలో రెండు విద్యాలయాలు ప్రారంభింప తలపెంది. వీనికి అవసరమైన ధనసహాయం ప్రభుత్వం పరిశీలనలోవుంది. ఆ విషయమై సహాలోచన జరుగుతుంది.

న్యూఢిల్లీ, మే 13

పెట్రోలియం వస్తువులకు ధరలను నిర్ణయించే విషయమై కేంద్రప్రభుత్వం ఒక పర్కింగ్ గ్రూపును ఏర్పాటుచేసింది.

కుటుంబ నియంత్రణ పథకం

అమలుకు పంజాబ్‌లో రూ. 2½ లక్షల కేటాయింపు

చండీఘర్, మే 13

పంజాబు రాష్ట్రంలో కుటుంబనియంత్రణ పథకం ప్రవేశానికి 1964-65 సంవత్సరంలో రెండున్నర లక్షలరూపాయలు కేటాయించారు.

సంచార నిరోధక అవసరాన్ని ఎక్కువ చేయించిన జిల్లాలకు ధనరూపంగా, యోగ్యత పత్రాల రూపంగానూ బహుమతులు యిస్తారు. మంచి పరిణామం సాధించిన ఆస్పత్రులకుకూడా ధనరూపంలో బహుమతులు యిస్తారు.

రాష్ట్రంలోని మూడు వందల కేంద్రాలలో యీ ఆపరేషన్లు చేస్తారు.

దేశంపట్లు అవిధేయత సహించమని శ్రీ నందా

తిరువనంతపురం, మే 13

"దేశంపట్ల అవిధేయతను దయాదాక్షిణ్యాలలో చూడమని ఆని కేంద్ర హోంమంత్రి శ్రీ నందా యీ దినం యిక్కడ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీలోని 'అతివాదులకు'పై నాతో సంబంధాలు పున్నట్లు భారతప్రభుత్వానికి బిరకైన ప్రమాణం వచ్చిందనీ, ఈ విషయానికి సంబంధించిన కొన్ని రహస్య పత్రాలు ప్రభుత్వస్వాధీనంలో వున్నాయనీ కొన్ని పత్రికలలో వచ్చినవార్తలను గురించి పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ నందాను అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ పై మాట అన్నారు.

"ప్రభుత్వంవద్ద పత్రాలుయేమైనాపున్నాయో లేదో నేను చెప్పను, కానీ ఎవరినుండైనాసరే, దేశంపట్ల యెవరైనా అవిధేయత ప్రదర్శిస్తే, వారిమ దయాదాక్షిణ్యాలతో మాడము. అవిధేయతను సహించబడాలము," అని శ్రీ నందా అన్నాడు.

అవినీతికి పాల్పడ్డ ఉద్యోగులపై చర్యలు

కార్యవిధానంలోని లోపాల పరిశీలనకు శ్రీ నందా సమ్మతి

తిరువనంతపురం, మే 13

ప్రతి పదినంవత్సరాల కొకపారి ఉద్యోగుల రికార్డును పరిశీలించి, అవినీతి చర్యలలో పాల్గొన్నవారిని ఉద్యోగ విరమణ చేయించాలని దక్షిణ మండల సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాన్ని గురించి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నందా, అవినీతికిపాల్పడ్డ ఉద్యోగులపైతరుగుల తీసుకోవటానికి కార్యవిధానంలోని అడ్డంకుల పట్ల సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రులు బాధ వ్యక్తపరిచారని చెప్పారు. ఒక ఉద్యోగి అవినీతి పరుడని తెలిసి, అతనిపై వర్యతీసుకుంటే, కార్య విధానంలోని కొన్ని లొసుగుల వలన అతను తిరిగి ఉద్యోగంలో ఉండగలుగుతున్నాడని ముఖ్యమంత్రులు చెప్పారని కూడా తెలియజేశాడు. ఆ విషయం పరిశీలిస్తామనీ, అన్యాయంగా ఏ ఉద్యోగి శిక్షింపబడకుండాకూడా శ్రీ నందా తెలియజేశారు.

దక్షిణమండల కౌన్సిల్ యాసారి సమావేశం ఆర్థికాభివృద్ధి పథకాలపురించి చర్చిస్తామన్నారు. ఆర్థిక పరిస్థితి యీ మండల ఆవసరాలు దృష్టిలోపెట్టుకొని ఎజండా తయారుచేస్తారని చెప్పారు, ఈ నార్థవ ప్రణాళిక తయారులో దీని ప్రభావం వుంటుందన్నారు. రాష్ట్రాలలో ప్రణాళికా ఉపసంఘాల బోర్డులు ఏర్పాటు చేయటానికి అంగీకరించినట్లుకూడా చెప్పారు.

బడుగు దేశాలకు అమెరికా సహాయం

2,250 మిలియన్ డాలర్లకు పార్లమెంటు దిగువసభ ఆమోదం

వాషింగ్టన్, మే 13

ఏడేళ్ళలను 1965 ఆర్థిక సంవత్సరంలో యిచ్చే సహాయం క్రింద అమెరికా పార్లమెంటు దిగువసభను చెందిన విదేశ వ్యవహారాలకమిటీ 2,250 మిలియన్ డాలర్లు ఇవ్వడానికి తన ఆమోదాన్ని తెలిపింది.

విదేశాలకు సైనిక సహాయానికిని 1000 మిలియన్ డాలర్లు. ప్రత్యేక సహాయనిధి క్రింద 150 మిలియన్ల డాలర్ల గ్రాంటు విషయమై రేపు ఓటింగ్ జరుగుతుంది.

బడుగుదేశాలకిచ్చే సాంకేతిక, ఆర్థిక సహాయంలో 400 మిలియన్ డాలర్లకు కోతవెట్టాలని మితవాద పక్షానికి చెందిన సభ్యులు ఇ. డోస్ అడ్డెర్ నాయకత్వాన ప్రతిపాదించిన తీర్మానాలు వీగిపోయాయి.

నీగ్రో ప్రదర్శకులకు గాయాలు

ఓక్లో, మే 13

దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతివివక్ష విధానానికి నిరసనగా నేడిక్కడొక స్టేడియంలో ప్రదర్శనలు జరిపిన నీగ్రో యువకుల్ని పోలీసులు బలవంతంగా చెయికిలాగివేసిన కారణంగా, పలువురికి బలమైనగాయాలు తగిలాయి.

ఆఫ్రికా నెన్సిన్ ఆటగాండ్రు నేడు నార్వే జట్టుతో డేవిస్‌కప్ పోటీలో పాల్గొనవలసియుండగా ఈ ప్రదర్శన జరిగింది.

పోలీసులు వదర్శకులను బయటనే ఆపు చేశారు. ఆయితే వాడు టిక్కెట్లుకొని లోపలికి పోయి, ఆటప్రారంభంకావడంతోనే, కోర్టులోకి దూకి, పెల్‌ను చింపివేసి, కోర్టులో ప్లేకార్డులు పట్టుకొని నరుతున్నారు.

మొదటి రౌండు ప్రారంభం కావటంతోనే విద్యార్థులతోసహా వలువురు కేకలువేస్తూ, కోర్టులోకి బలాగింజను విసిరారు, ఆ దశలో పోలీసులు బ్యాం దించుకొని శాంతపరిచి బయటికిలాగివేసిన ప్రయత్నించటంతో పోలీసులకూ వారికీ ఘర్షణ ప్రారంభం అయ్యింది.

కూబా చక్కెర మిల్లుపైదాడిచేసిన అమెరికా ఏజెంట్లు

కాస్ట్రో ప్రకటన

హవానా, మే 13

అమెరికాలో నివాసం ఏర్పరచుకొని అమెరికా ప్రభుత్వం పోషణ కింద ఉన్న క్యూబా విద్రోహులు కొందరు ఒక నావలో వచ్చి ఆగ్నేయ క్యూబాలో ఒక మంచదార మిల్లుపై ఫిరంగులను, మర తుపాకులనూ ప్రయోగించి దెబ్బతీశారని ప్రధాని ఫైడెల్‌కాస్ట్రో నేడు ప్రకటించారు.

ఓరియంట్ రాష్ట్రంలోని సిలోన్ రేవుపట్టణంలోని పంచదార మిల్లుపై ఈదాడి జరిగింది.

ఈ దాడివలితంగా అక్కడ 75 వేల బస్తాల చక్కెర తగలబడి పోయిందని కాస్ట్రో తన ప్రకటనలో తెలిపారు.

ప్రకృతి చికిత్సాలయము

పటమటలంక — ఫోను: 2413 — విజయవాడ-6

సమస్త రుగ్మ, దీర్ఘ రోగములకు వివిధ ప్రకృతి చికిత్సలచే శాశ్వతముగా నివారణ చేయబడును.

వేసవి శలవులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినవి.

వివరములకు, ఉచిత సలహాలకు 15 ని. పై, తపాలా బిళ్ళతో సంపండి.

ప్రధాన వైద్యులు: డాక్టరు A. P. రంగ, N. D. D. P. C.

మేనేజింగు ట్రస్టీ & ప్రొపైటరు,

వల్లూరు పూర్ణచంద్రరావు

తెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా ఆకివీడు పంచాయితీకి యీ దిగువ పనులు చేయుటకు సీలువేయ బడిన తెండర్లు ది 18-5-1964 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే పంచాయితీ ఆఫీసులో తీసుకోవబడును. తెండర్లు అదే రోజు సాయంత్రం 4-15 నిటకు తెరవబడును. తెండరుదార్లు దిపాజిట్లు చెల్లించి తెండర్లు దాఖలు చేయవలయును. వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవలయును.

వివరము	ఎస్టిమేటు	చెల్లించవలసిన ధరావత్తు
1. పంచాయితీ ఆఫీసు భవనమువద్దనుండి నుంకర వారి యింటివరకు బ్లాక్ మెటల్‌రోడ్డు వేయుటకు	5000/-	250/-
2. ఆంజనేయస్వామి గుడివద్దనుండి సుబ్రహ్మణ్యస్వామి గుడివరకు బ్లాక్ మెటల్‌రోడ్డు వేయుటకు	5000/-	250/-
3. పోతుల సుబ్బన్నకొట్టువద్దనుండి ఆంజనేయస్వామిగుడి వరకు బ్లాకుమెటల్ రోడ్డువేయుటకు	5000/-	250/-
4. ఆకివీడు పంచాయితీ పరిధియారోని బడేటి వెంకట్రామయ్య నాయుడు పాయ్కునిర్మాణము నిమిత్తము	20000/-	1000/-

(సం.) యం. వి. గణపతిరాజు,
కార్యనిర్వహణాధికారి.
ఆకివీడు గ్రామపంచాయితీ, 7-5-1964

విద్యార్థులకు సహాయపడుటకు

స్టేట్ బ్యాంకు సహాయం

మీకు తెలుసా? విద్యార్థులకు సహాయపడటానికి స్టేట్ బ్యాంకు ఒక లాభకరమైన స్కీము మొదలు పెట్టిన విషయం.

ఇప్పటికే 4000 విద్యార్థులకు యీ బ్యాంకు మంచి లాభకరమైన సహాయం చేసింది. 17 కోట్ల మంది ప్రజలకు మేలు చేసే యీ బ్యాంకు మీకు కూడా సహాయం చేయగలదు.

తక్కువ వడ్డీతో, స్వల్పకాల-దీర్ఘకాల విడుదులు; తక్కువ చేయదగిన హామీలు; ఉద్యోగ విరమణ కాలములో ప్రతి దశలోను మా లాభకరమైన సహాయ సహకార ములు లభించును.

దగ్గరలోనున్న మా బ్రాంచి ఏజెంటును కలుసుకొని ఆయన సహాయము ఎంతకు చేయగలదో తెలుసుకోండి. మీరు ఎప్పుడూ స్టేట్ బ్యాంకులో మంచి స్నేహితుని చూడగలరు. ఇండియాలో కల్లా చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహమిచ్చేబ్యాంకు.

దొంగ సారాయి తయారీ

ముద్రాసులోకంటే హైద్రాబాదులోనే హెచ్చుగావున్నదని శ్రీ కామరాజ్ వెల్లడి

మద్రాసు, మే 13 (స్వంత రాజకీయవార్తల ప్రత్యేక ప్రతినిధి)

మద్యపాన నిషేధమే అంతగొంచి తగినకి ప్రధాన కారణమును అభిప్రాయంతో రాష్ట్ర మీవిధంగా జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడిక్కడ ప్రెస్‌గిల్డువారు తనగౌరవార్థం ఏర్పాటు చేసినసభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ, అన్నారు. శ్రీ కామరాజ్ ఎ.ఐ.సి.సి. సమావేశంలో పాల్గొనడానికి బొక్కడకు వచ్చారు.

దొంగ సారాయి తయారీ మద్యనిషేధం అమలులోవున్న ముంబాయిలో కంటే నిషేధం లేని హైద్రాబాద్ లోనే హెచ్చుగా వుందని ఆయనన్నారు.

మద్రాసు రాష్ట్రంలో తనకు తెలిసినంతవరకూ మద్యపాననిషేధంఅమలుప్రారంభంగానే పొగాకుతున్నదన్నారు.

షేక్ అబ్దుల్లా ఇటీవల ప్రకటనలపై అడిగిన ప్రశ్నలకు శ్రీ కామరాజ్ సమాధానం చెప్పడానికి నిరాకరించాడు.

కామరాజ్ పథకాన్ని ఉసంహరించుకోవాలని కోరుతూ ఒక రిట్టను సుప్రీంకోర్టులో ఒక అసిస్టెంట్ రిజిస్ట్రార్ దాఖలు చేసినట్లు తనకు తెలిసిందని శ్రీ కామరాజ్ చెప్పారు. అంటే ఆ తీర్మాన ప్రతిపాదకులు ఆత్యేకంగా ఆ తీర్మాన ప్రతిపాదకులు ఆత్యేకంగా తెలుసుకోకుండా తన అభిప్రాయం చెప్పలేదన్నారు.

[కామరాజ్ పథకాన్ని అనుసరించి కొంతమంది సీనియర్ మంత్రులు తప్పుకోవడం ప్రారంభించారు.]

తనకు తెలిసినంతవరకు కామరాజ్ పథకంవల్ల రాష్ట్రాభివృద్ధి స్తంభించిందని తాను భావించడం లేదన్నారు.

రాజకీయ పరిశీలకులు అధికార మార్పును ఆశించిన వారిని మరింత ముందుకు తీసుకొంటారా అని ప్రశ్నించగా అలాంటి ప్రతిపాదన ఏదీ తమ ఆలోచనలో లేదన్నారు.

మంత్రిపదవులనుండి రాజీనామాలు ఇచ్చిన వారు మునుపటి పార్టీపనిని చేస్తున్నారని, రాష్ట్రాల్లో పర్యటనలకు ప్రభుత్వానికీ కాంగ్రెస్ సంస్థాగతవిధ్య సమన్వయం కుదుర్చుతున్నారని చెప్పారు.

ఆలోకమోహన కాంగ్రెసులో చేరతున్నారా అని ఒకరు ప్రశ్నించగా కొంతమంది పి. యస్, సభ్యులు కాంగ్రెసులో చేరాలని అభిలషించుచున్నారనీ, వారు కాంగ్రెసులో చేరడాన్నిపార్లమెంటరీపార్టీ ఆహ్వానించుతున్నదని శ్రీ కామరాజ్ తెలిపారు.

కాంగ్రెసువారంతా దేశ వ్యవహారాల మంత్రి శ్రీ నంద అవినీతి నిర్మూలనకోసం స్థాపించబున్న కొత్తసంస్థ "సంయుక్త సదాచార సమితి"లో చేరవలసివుంటుంది అని ప్రశ్నించగా శ్రీ కామరాజ్ అలాగే అనుకుంటున్నాను" అని సమాధానం చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కాలపుటి మంత్రులు, పార్లమెంటు, శాసనసభల్లో కాంగ్రెసు సభ్యులు తమ ప్రయివేటు ఆస్తుల వివరాలను, ఆదాయానికి సంబంధించిన లెక్కలు తమకు సమర్పించకున్నారనీ, అయితే, వాటిని బహిరంగ పరచవలసిన అని శ్రీ కామరాజ్ చెప్పారు.

మరో ప్రశ్నకు శ్రీ కామరాజ్ జవాబిస్తూ, వ్యవసాయోత్పత్తి తగ్గడానికి భూసంస్కరణలలో మెలకువతనం కారణం కావని చెప్పారు. వాతావరణం అనుకూలంగా లేక, వరదలవలన, ఎరువులసరఫరా లేక వ్యవసాయోత్పత్తి తగ్గిందన్నారు.

శ్రీ కామరాజ్ తన సమాధానాలన్నింటినీ తమిళంలో చెప్పగా వానిని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎ. రాజగోపాలన్ ఇంగ్లీషులోకి అనువదించారు.

నాటో తాటుమికి నూతన కార్యదర్శి

హేగ్, మే 13

ఇటలీకి చెందిన సిగ్నోర్ మాన్‌లోబ్రోసీ యీనాడు ఈ సంవత్సరం ఆగస్టు 1 వ తేదీ నుండి ప్రధాన కార్యదర్శిగా వుంటుందని నాటో మంత్రిమండలి సమావేశం ఏకగ్రీవంగా కోరింది.

ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా వుంటున్న డిర్క్ స్టార్కర్ డచ్ దేశస్థుడు.

నూతనంగా నియమితుడయ్యే బ్రోసియో వయస్సు 67 సంవత్సరాలు. ప్రస్తుతం ఆయన పారిస్‌లోని ఇటలీ రాయబారిగా వుంటున్నారు.

సదాచారసమితి మహారాష్ట్ర శాఖ

శ్రీ నందాచే ప్రారంభం

బొంబాయి, మే 13

సంయుక్త సదాచారసమితి మహారాష్ట్ర శాఖను కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ప్రజాజీవితంలోను, పరిపాలనా వ్యవహారాలలోను అవినీతిని నిర్మూలించడంకోసం ఈ సంయుక్త సదాచార సమితిని స్థాపించిన విషయం పాఠకులకు విదితమే.

మహారాష్ట్ర గవర్నరు హరీసింగ్ నవహద్ అధ్యక్షుడు శ్రీ టి. యన్. దాస్కి అధ్యక్షతన ఈ బొంబాయి శాఖ ఏర్పడింది.

ఈ సందర్భంలో శ్రీ నంద ప్రసంగిస్తూ, ప్రజల నైతికవర్తన అవినీతితో కలుషితమైతే అంతర్గత, బహిర్గత శత్రువుల వ్యతిరేకంగా నిలబడే శక్తిలేక దేశం నిర్వీర్యమై పోతుందని అన్నారు.

భారత సరిహద్దుల్లో పెరుగుతున్న స్థితిలో ఈ అవినీతిని అంత మొందించడం అత్యవసరమని చెప్పారు. ఎట్టి సవాలైనా ఎదుర్కొనే స్థితిలో భారత రక్షణ దళాలు ఉన్నాయనడంలో సందేహమేమీ లేదనీ, అయినప్పటికీ నిజాయితీ పరులైన ప్రజల నైతికబలమీదనే దేశ రక్షణ ఆధారపడి వుందనీ అన్నారు.

ప్రభుత్వ మొక్కుబడి ఈ లక్ష్యాన్ని సాధించలేదని, ప్రజల చైతన్యాన్ని జాగరితం చేయడానికి, అవినీతి, సాంఘిక వ్యతిరేక అలవాట్లను అంతమొందించే సాంఘిక వాతావరణాన్ని కల్పించడానికి ప్రభుత్వంతో అనధికార సంస్థలు కూడా చేదులు కలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నిరుద్యోగం, ఆహార ఉత్పత్తి, దేశాభివృద్ధి మున్నగు విషయాలను దేశం నేదెర్కొంటూవున్న దనీ, దేశంలో అవినీతిని రూపుమాపకపోతే ఈ సమస్యలకు పరిష్కార మార్గం అసాధ్యమని ఆయన చెప్పారు.

శాంతికొరకు భారతదేశ కృషి

బల్గేరియా రాయబారి ప్రశంస

న్యూఢిల్లీ, మే 13

బల్గేరియా రాయబారి క్రిస్టో దిమిట్రావ్, రాష్ట్రపతి రాధాకృష్ణను రాష్ట్రపతి భవనంలో కలుసుకొని ఉద్యోగపత్రాలను సమర్పించారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, వలసవాదానికి వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కొరకు ప్రజలు జరుపుతున్న పోరాటానికి భారతదేశం చేస్తున్న సహాయానికి బల్గేరియా ప్రభుత్వం ఎంతో హర్షిస్తోం దన్నారు. దేశాలమధ్య శాంతి, సుహృద్భావం నెలకొల్పటానికి భారతదేశం చేస్తున్న కృషిని తమ ప్రభుత్వం హర్షం తెలియజేస్తోం దన్నారు.

బల్గేరియా, భారతదేశాలమధ్య ప్రస్తుత సంబంధాల పురోగతి, యీ సంబంధాలను అర్థిక, సాంస్కృతిక రంగాలకు విస్తృత పరచవచ్చునని తమకు విశ్వాసం కలిగించిందన్నారు.

రాయబారికి డాక్టర్ రాధాకృష్ణ స్వాగతం చెపుతూ, బల్గేరియా, భారతదేశాలు దేశ, విదేశాలలో శాంతికొరకు, అభ్యుదయం కొరకు కృషిచేస్తున్నాయన్నారు.

ఈ కృషిలో ఉభయదేశాలు కలసి పని చేయాలనీ, ఉమ్మడిసమస్యల్ని సాధించగలమనీ వక్కాణించాడు.

సాయుధ పాకిస్తానీయుల దాడి

నాదియా జిల్లాలో కాష్‌పూర్ పట్ట

కలకత్తా, మే 13

సాయుధ పాకిస్తానీయులు ఒక ముఠాగా నాదియా జిల్లాలోని కాష్‌పూర్ పట్ట భారత భూభాగంలోకి చొచ్చుకొనివచ్చి అక్కడి పున్న కొందరు గ్రామస్థులను బందీలుగా పట్టుకొని పోయారు.

అక్కడి పోలీసులకు సమాచారం అందిన వెంటనే వారిని విడిపించడానికి పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్ళిన భారతీయ పోలీసులు వారిని వారించడం కాల్పులకు దారితీసింది.

అత్మరక్షణకోసం భారతీయ పోలీసులు కాల్పులు జరపగా ఒక పాకిస్తానీయుడు గాయపడ్డాడు. అతన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. తరువాత పాకిస్తానీయులు వెనుదిరిగిపోయారు.

కూర్పు పాకిస్తాన్ నుండి 3 లక్షల 40 వేలమంది కాందిశీకుల రాక

న్యూఢిల్లీ, మే 13

కూర్పు పాకిస్తాన్‌నుండి మూడు లక్షల నలభై వేలమంది కాందిశీకులు ఈ సంవత్సరం జనవరి 1 వ తేదీనుండి మే 8 వ తేదీవరకు వచ్చినట్లు ప్రభుత్వం, పునరావాసంలో ప్రత్యేక అధికారిగా ప్రకటించారు.

వీరిలో 1 లక్ష 87 వేల 332 మంది పశ్చిమ బెంగాల్‌కు వచ్చారని, లక్ష 10 వేల 246మంది అస్సాంలోకి ప్రవేశించారని తెలియజేశారు.

ఈ మూడు రాష్ట్రాలలోకి ఈ సంవత్సర మార్చిలో 95 వేల 149 మంది కాందిశీకులు తరలివచ్చారు. ఆ సంఖ్య ఏప్రిల్‌లో 98 వేలకు పెరిగింది.

పంపాదకవర్గం: కాట్రగడ్డ నాగగోపాలరావు (బాధ్యులు) ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ నాగగోపాలరావు, స్వతంత్ర లిమిటెడ్ ప్రింటర్స్, విజయవాడ-4.